# సూర్య
www.suryaa.com

## విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో.. ఖమ్మం రూరల్, ఏన్కూర్, వేంసూర్, సత్తుపల్లి రూరల్

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525



# సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com




మంగళవారం 25, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు




## శివరాత్రి జాతర చూద్దాం
# రారండోయ్...

- నేటినుండి శివరాత్రి జాతర ప్రారంభం..
- జాతర ఏర్పాట్లు సర్వం సిద్ధం..

వివరాలు 2లో..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కొలువైన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి (మృత్యుంజయ) ఆలయం భక్తులకు కొంగుబంగారంగా పూజలు అందుకుంటుంది. ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుంటే మృత్యువు దరి చేరదని ఆయురారోగ్యాలతో జీవిస్తారని ప్రగాఢ నమ్మకంతో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తుతారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర జరుగుతుంది. మంగళవారం నుండి ప్రారంభమై గురువారం తో ముగుస్తుంది. 26 బుధవారం నాడు రాత్రి 10 గంటలకు శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది.



## నీలాద్రీశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి
# సర్వం సిద్ధం

- భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఏర్పాట్లు
- ప్రత్యేక ఆకర్షణగా రుద్రాక్ష మహా శివ లింగం
- కుంభమేళా జలంతో అభ్యంగన స్నానాలు
- ఉచితంగా చంద్రకాంత మణిలు వితరణ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్బంగా పెనుబల్లి మండలంలోని శైవ క్షేత్రాలు పార్వతి పరమేశ్వరుడి కల్యాణ మహెూత్సవానికి ముస్తాబై ఉత్సవ శోభను సంతరించు కుంటున్నాయి. శైవక్షేత్రాలకు రంగులు విద్యుత్ దీపాలతో అలంకరించి అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు. నీలాద్రి అటవీ ప్రాంతంలో కొలువైయున్న ప్రముఖ శైవపుణ్యక్షేత్రం నీలాద్రీశ్వర ఆలయంలో మహాశివరాత్రి కళ్యాణ మహెూత్సవానికి దేవాదాయశాఖ భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది. 23 నుండి 27 వరకు ఐదు రోజులపాటు జరిగే శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ సర్వం సిద్ధం చేసింది. 2లో

## ఆర్థిక సామాజిక, రాజకీయ హక్కులకోసం దళితులు ఏకం కావాలి

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** ఆర్థిక సామాజిక, రాజకీయ హక్కుల కోసం దళితులు ఏకం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం బండి నాగేశ్వరరావు అధ్యక్షతన అట్టహాసంగా జరిగిన దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్ పి ఎస్) భద్రాద్రికొత్తగూడెం జిల్లా మహాసభలో ఎమ్మెల్యే మాట్లాడారు. 2లో

## చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నీటి విడుదల షెడ్యూల్ పై రైతులకు ముందుగా సమాచారం అందించాలి
- రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి
- పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్

7లో

## పోలింగ్ సందర్భంగా
# ప్రచారం నిషేధం

- 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్
- ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు
- ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** ఈ నెల 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. 2లో

## రాష్ట్ర స్థాయి కబడ్డీ విజేతగా
# భద్రాద్రి జిల్లా బాలికల జట్టు

### అభినందించిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్



2లో

**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) -** వికారాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 34వ సబ్ జూనియర్ అంతర్రాష్ట్ర బాలబాలికల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీల్లో ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు సత్తా చాటి విజేతగా నిలిచింది. కాగా విజయం సాధించిన బాలికల జట్టును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్ అభినందించారు.

## నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకత విద్యార్థులు అలవర్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 10వ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి
- రాబోయే నెల రోజుల పాటు ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలి
- విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి
- పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలోని మోడల్ పాఠశాల, కళాశాల ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, ఫిబ్రవరి -24 :** నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకత విద్యార్థులు అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలం, టేకులపల్లి గ్రామంలో పర్యటించి తెలంగాణ మోడల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. 10వ తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని, ఉపాధ్యాయిని బోధిస్తున్న తీరును పరిశీలించారు. 2లో

# శివరాత్రి జాతర చూద్దాం రారండోయ్...





మొదటి పేజీ తరువాయి

కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు చుట్టుపక్కల జిల్లాలతో పాటు పక్క రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకుంటుంటారు...

### ఆలయ చరిత్ర

1975లో అప్పటి దేవాదాయ శాఖ స్థపతి గణపతి ఆధ్వర్యంలో శివాలయానికి శంకుస్థాపన చేసి గర్భాలయం వరకు నిర్మించి నిలిపివేశారు. పెనుబల్లి వాస్తవ్యులు వంగా సీతారామయ్య ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు కళ్యాణం జరుపుతూ ఉండేవారు. క కాలక్రమేన ఆలయం శిలావస్థకు చేరింది. 1985లో గ్రామస్తులు గుడి సత్యనారాయణ సిద్ధాంతి చేత ఆలయ వాస్తు చూపించి ఆలయ గర్భగుడిలో ఆయన కొంతసేపు జ్ఞానం చేసి త్వరలో ఆలయం మృత్యుంజయ ఆలయంగా ప్రసిద్ధి చెందుతుందని తెలిపారు. 2006లో విజయదశమి రోజు ఆలయాన్ని పునర్నిర్మానం చేసేందుకు అన్నపురెడ్డిపల్లి విద్యావేత్త, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు గ్రామస్తులతో చర్చించారు. దేవాదాయ శాఖ నుండి 13 లక్షల రూపాయలు మంజూరు చేయగా మిగతా ధనమును సొంతవేయంతోపాటు మరికొందరి భక్తుల సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 108 శివలింగాకారాలతో కూడిన గర్భగుడిని నిర్మించి 2007 ఫిబ్రవరి 7 మాఘ మాస శుద్ధ పంచమి నాడు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి విగ్నేశ్వర స్వామి, నందీశ్వరుని ప్రతిష్ట చేశారు. ఆలయ ప్రాంగణంలో భారీ శివపార్వతుల విగ్రహమూర్తులు, పెద్ద నందీశ్వరుడు, దక్షిణామూర్తి, మృత్యుంజయుడు, భక్తకన్నప్ప, ఆంజనేయస్వామి, కోనేరు, యాగశాల, నవగ్రహాల ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, సూర్య శివలింగం ఏర్పాటు చేశారు. అనంతరం జల లింగేశ్వర స్వామిని ప్రతిష్ట చేశారు. భక్తుల వసతి సౌకర్యం కోసం కోటి రూపాయల వ్యయంతో విశ్రాంతి గదుల భవనాన్ని నిర్మించి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖకు ఇచ్చారు. దేవాదాయ శాఖ అప్పటినుండి ప్రతి సంవత్సరం శివరాత్రి జాతరను మారగాని శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిపిస్తూ వచ్చారు.

### ఆలయంలో ఉత్సవాలు:-

మృత్యుంజయ ఆలయంలో ప్రతి సంవత్సరం మాఘమాసంలో వచ్చే శుద్ధ పంచమి న వార్షికోత్సవం, శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణం, కార్తీక మాసంలో కార్తీకమాస పూజలు, కార్తీక పౌర్ణమి, నాగుల చవితి వేడుకలు, ప్రతినెల మాస శివరాత్రి రోజు శివపార్వతుల కళ్యాణం, ప్రతినెల పౌర్ణమి రోజు చండీ హెూమం, ప్రతి సోమవారం అన్నదాన వితరణ కార్యక్రమాలు ఆలయ సిబ్బంది ఏర్పాటు చేస్తూ ఉంటారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారు.

### నేటి నుండి శివరాత్రి జాతర ప్రారంభం:-

మంగళవారం నుండి శివరాత్రి జాతర ప్రారంభం అవుతుందని ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ తెలిపారు. శివరాత్రిని పురస్కరించుకొని ఆలయానికి మిలిమిట్లు కొలిపె విద్యుత్ లైట్లు, మామిడి- అరటి - పూల తోరణం తో అలంకరణ, చలువ పందిర్లు, మంచినీటి సౌకర్యం, వాహనాల పార్కింగ్, అన్న ప్రసాద వితరణ, కొత్తగూడెం డిఎస్పి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు, సత్తుపల్లి- కొత్తగూడెం నుండి ఆర్టీసీ బస్సుల సౌకర్యం, ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం, పంచాయతీరాజ్ శాఖ నుండి ఆలయ ప్రాంగణ పరిశుభ్రత- మంచినీటి సౌకర్యం వీటితోపాటు కొన్ని స్వచ్ఛంద సంస్థలు మంచినీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

### జాతరకు రారండోయ్:-మారగాని



శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మూడు రోజులపాటు జరిగే శివరాత్రి జాతరకు భక్తులు రారండోయ్ అని ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లు సర్వం సిద్ధం చేస్తున్నామని, స్వామివారి కళ్యాణం బుధవారం రాత్రి 10 గంటలకు అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు.

# నీలాద్రీశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధం







మొదటి పేజీ తరువాయి

తెల్లవారుజాము నుండి స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఈ ఓ రమణ తెలిపారు. గత ఏడాది 1.50 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఈ సంవత్సరం సుమారు 2 లక్షలు మంది భక్తులు వస్తారని అంచనా వేసామని తెలిపారు. ప్రతి భక్తుడికి స్వామివారి దర్శనము ఏ విధంగా దేవాదాయ శాఖ ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్ లో ఏర్పాటుచేసారు. కోనేరులో భక్తులు స్నానం ఆచరించేందుకు షవర్లు ఏర్పాటు చేసి ఆడువారు దుస్తులను మార్చుకునేందుకు సౌకర్యవంతమైన ఏర్పాట్లను చేసామని అన్నారు. పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, అటవీశాఖ సిబ్బందితో ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. గత అనుభవాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ విషయంలో పోలీసుశాఖ పకడ్బందీ ఏర్పాట్లును చేశారు.

### రుద్రాక్ష మహా శివలింగం ప్రత్యేక ఆకర్షణ

నేపాల్ నుండి 2.25 లక్షలు రుద్రాక్షలతో నీలాద్రి సన్నిధిలో మహా శివలింగాన్ని అభిషేకంచనున్నారు. గురువు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రుద్రాక్ష అభిషేకం అనంతరం భక్తుల దర్శనం మృత్యుంజయ హెూమాలు నిర్వహించి భక్తులకు రుద్రాక్షలను పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మర్చి 29వ తేదీన షష్ఠగ్రహ కూటమి, కాలసర్ప దోషము ఉందని తెలిపారు. 2019లో షష్ఠగ్రహ కూటమి జరిగిందని దానికి పరిహారంగా మహాశివరాత్రి రోజున సుదర్శన మంత్రంతో కలిపి మహా మృత్యుంజయ హెూమం, నవగ్రహ శాంతిని చేస్తున్నట్లు తెలిపారు. మహా కుంభమేళలో తీసుకొచ్చిన నీటిని 108 స్ఫటిక శివలింగాలకు అభిషేకించి ఆ జలంతో అభ్యంగన స్నానం చేయించి చంద్రకాంత్ మణి, తాయత్తులను భక్తులకు ఉచితంగా ప్రసాదించనున్నట్లు గురు విజయ్ కుమార్ తెలిపారు. సాయంత్రం 2.25లక్షలు రుద్రాక్షలతో 14 అడుగుల మహా శివలింగానికి రుద్రాభిషేకం చేసి రుద్రాక్షలను, శంఖాలను ఉచితంగా భక్తులకు పంపిణీ చేస్తామని తెలిపారు.

# ఆర్థిక సామాజిక, రాజకీయ హక్కులకోసం దళితులు ఏకం కావాలి

మొదటి పేజీ తరువాయి

దళితుల సంక్షేమానికి సరిపడా నిధులు కేటాయించాలన్నారు. కుల దురహంకార దాడులు హత్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ మహాసభలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పీఎస్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె. ఏసురత్నం, మరుపాక అనిల్ కుమార్, రైతు సంఘాల జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, డిహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్ ప్రసంగించారు.

# నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకత విద్యార్థులు అలవర్చుకోవాలి ... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మొదటి పేజీ తరువాయి

ఉపాధ్యాయుడిలా 10వ తరగతి విద్యార్థులకు కలెక్టర్ సోషల్ స్టడీస్ క్లాస్ తీసుకున్నారు. బెంగాల్ విభజన, ఇండియా మ్యాప్, వాతావరణం వంటి పలు అంశాలను కలెక్టర్, చాక్ పీస్ తో బోర్డుపై బొమ్మలు వేస్తూ విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకోవాలని, వాటి సాధన దిశగా నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకతను అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. మనం వీక్ గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్ గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు. తరగతి గదిలో బాగా చదివే పిల్లలు కొంత వెనుకబడిన పిల్లలకు సహాయం చేయాలని, ఇతరులకు మనం ఒక అంశాన్ని బోధిస్తే ఆ అంశం మనకు బాగా గుర్తుంటుందని అన్నారు. రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సమయమ లేచి చదువు కోవాలని అన్నారు. పెట్రోల్ లేకుండా కారు నడవడం ఎలా సాధ్యం కాదో, అదేవిధంగా ఖాళీ కడుపులతో ఉంటే చదువు మెదడుకు ఎక్కదని, విద్యార్థులు తప్పనిసరిగా బ్రేక్ ఫాస్ట్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని అన్నారు. జీవితంలో ఎదురు దెబ్బలు సహజమని, అట్టి పరిస్థితులను ఎదుర్కొని లక్ష్యం దిశగా కృషి చేసిన వారే విజయం సాధిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాలలో టాయిలెట్స్ ఎలా ఉంటున్నాయి, రెగ్యులర్ గా క్లీన్ చేస్తున్నారా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, స్నాక్స్ ఏం ఇస్తున్నారు మొదలగు వివరాలను కలెక్టర్ పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ కావాల్సిన వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, పెనుబల్లి మండల విద్యాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ సుధీర్, ఎంపిడిఓ అన్నపూర్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం

మొదటి పేజీ తరువాయి

సైలెన్స్ పీరియడ్ లో భాగంగా ఈనెల 25 సాయంత్రం 4.00 గంటల నుండి 27 సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందన్నారు. ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎంసీసీ, టీం సభ్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని వెల్లడించారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ విజేతగా భద్రాద్రి జిల్లా బాలికల జట్టు

మొదటి పేజీ తరువాయి



వారికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి జిల్లాలోని క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటేలా చేసేందుకు కృషి చేస్తున్నామని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులకు సింథటిక్ మ్యాట్ తో కూడిన కబడ్డీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో భవిష్యత్ లో మంచి హెూదాతో కూడిన ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, జాతీయ స్థాయిలో రాణించి భద్రాద్రి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ,భద్రాద్రి జిల్లా సెక్రటరీ కె స్వాతిముత్యం, ట్రెజరర్ నరేష్, కోచ్ సిహెచ్ రాంబాబు, వెంకట్, యూత్ కాంగ్రెస్ నాయకులు గులాం మతిన్, కుంచం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 25, ఫిబ్రవరి 2025

# ఇల్లందు శివాలయం లో మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి












కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరు కానున్న భక్తజనులు

## 1940లో కాశీ నుండి తీసుకొచ్చిన శివలింగాన్ని ప్రతిష్టించిన స్వర్గీయ సత్తులాల్ దమ్మిలాల్

## 85 ఏళ్లుగా ఆలయంలో శివరాత్రి జాగారాలు చేస్తున్న అశేష భక్తులు

**ఇల్లందు,సూర్య(మేజర్ న్యూస్)–** మహాశివరాత్రి పండుగ పర్వదినం రోజున ఇల్లందు మెయిన్ రోడ్ కూరగాయల మార్కెట్ వద్ద గల శివాలయం లో జగదాంబ సమేత కాశీ విశ్వేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరపడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. శివరాత్రి రోజున భక్తులు జాగాహార దీక్షలు చేయడానికి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అయితే మొదట్లో ఈ ఆలయాన్ని శివాలయం పేరుతో పిలిచేవారు. 1940 ప్రాంతంలో ముందుగా కాశీ నుండి తీసుకువచ్చిన శివలింగాన్ని స్వర్గీయ నత్తులాల్ దమ్మిలాల్, ఆయన కుటుంబీకుల ఆధ్వర్యంలో ప్రతిష్టాపన జరిగింది. తరువాత కొన్ని రోజులకు శ్రీ జగదాంబ అమ్మవారిని కూడా విగ్రహ ప్రతిష్టాపన చేసి మరికొన్ని రోజుల తర్వాత ఆంజనేయ స్వామి, కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణం జరిపించి అభివృద్ధి చేశారు. నాటి నుండి ప్రతి మహాశివరాత్రి రోజు మేళాతాళాలు,మంగళ వాయిద్యాలతో ఘనంగా కాశీ విశ్వేశ్వరుని ఊరేగించి కళ్యాణం జరిపించడం ఆనవాయితీగా వస్తుంది. సత్తులాల్ దమ్మిలాల్ అనంతరం వాళ్ళ కుటుంబ సభ్యులు దశలవారీగా (అనువంశిక ధర్మకర్తలుగా) కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు.

### స్వర్గీయ సత్తులాల్ దమ్మిలాల్ కుటుంబం చరిత్ర

ఇల్లందులో 1885 వ సంవత్సరంలో బొగ్గ గను లు ప్రారంభమయ్యాయి. గను లలో పనిచేయడానికి ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ప్రాంతాల నుండి అనేక మంది ఇల్లెందుకు వలస వచ్చారు. అందులో భాగంగానే దమ్మిలాల్ పూర్వీకులు నత్తులాల్ , వారి కుటుంబంతో ఇల్లందుకు వచ్చి స్థిరపడ్డారు. సత్తులాల్ సంతానమే దమ్మిలాల్. దమ్మిలాల్ కు నలుగురు భార్యలు. మొదటి భార్య లింగమ్మ, రెండవ భార్య దేవకరణమ్మ, మూడవ భార్య రామ్ దులారి భాయ్, నాలుగవ భార్య కౌసల్య బాయ్. మొదటి భార్య కు ఒక కొడుకు ముగ్గురు కుమార్తెలు యశోద , పాపాలాల్, అనసూయ బాయ్, మనీ బాయ్. స్వర్గీయ కౌసల్య బాయి కుమారులు స్వర్గీయ అమృతలాల్, స్వర్గీయ విజ్జులాల్, స్వర్గీయ పాపా లాల్ వారీ సంతానం. గణేష్ లాల్, జ్యోతి, అనసూయ బాయ్ సత్యనారాయణ కుమారుడు శంకర్ లాల్, మనీ బాయ్ బ్రిడ్జ్ మోహన్సింగ్ ఒక కుమారుడు రాజేందర్ సింగ్, కుమార్తెలు జమున దేవి, మాయాదేవి, లల్లి, పప్పీ, విజ్జులాల్ సంతానము. నరేష్ కుమార్, నీరజ్ కుమార్, ఆనంద్, కుమార్తెలు దీపా, అర్చన, శంకర్ లాల్ కుమారులు మయూర్, వినూర్, అనికేత్, కుమార్తె అంబిక, రాజేందర్ సింగ్ ఇద్దరు కుమారులు అక్షయ్ కుమార్, నందు, కూతురు ప్రియాంక, నరేష్ ప్రతిభల కుమారుడు మనీష్ కూతురు సోనియా, నీరజ్ కుమార్ ఆశా కూతురు తానియా, కన్నక్, ప్రస్తుతానికి అనువంశ ధర్మకర్తలుగా మా తాతగారైన దమ్మిలాల్ బాటలో నడుస్తూ ఆలయ అభివృద్ధికి వారంతా కృషి చేస్తామని తెలియజేస్తున్నారు.ఆలయ వ్యవహారాలు లావాదేవీలు అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే ప్రస్తుతం నరేష్ కుమార్, నీరజ్ కుమార్ ఆనంద్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు నాగభూషణం,రాజు పండిట్, ప్రస్తుత కమిటీ సభ్యులు నీలం శ్రీరాములు రెడ్డి, జడల వీరేశం, వేణుగోపాల్, తదితరులు ఉన్నారు. కాబట్టి మహాశివరాత్రి రోజున ఆలయంలో జరిగే పూజా కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అనువంశిక ధర్మకర్తలు ప్రార్థిస్తున్నారు.

# పట్టణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు వెలగందుల నారాయణ మృతి





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు, స్వాతంత్ర సమరయోధులు ఎలగందుల నారాయణ (96) ఆదివారం రాత్రి మృతి చెందారు. 1930లో జన్మించిన నారాయణ కు నలుగురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. పద్మశాలి సంఘం ఇల్లందు పట్టణ అధ్యక్షునిగా ఐదేళ్ల బాధ్యతలు నిర్వహించి సంఘ భవన నిర్మాణానికి స్థల సేకారులతోపాటు తన హయాంలోనే నిర్మాణాన్ని పూర్తి చేశారు. అంతేకాకుండా స్థానిక స్టేషన్ బస్తీలో రామాలయం నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజల మన్నలను పొందారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తూ, వారికి పుస్తకాలను, బట్టలను అందించేవారు. పట్టణ పద్మశాలి సంఘానికి తన వంతు కర్తవ్యం గా ఎలనేని సేవలు చేశారని, తాను పట్టణంలో ఎక్కడికి వెళ్లినా కాలినడకన వెళ్లేవారని, పలువురి యోగ క్షేమాలను తెలుసుకుంటూ ఉండేవారని పట్టణ పద్మశాలి సంఘ నేతలు తెలిపారు. 95 ఏండ్లు జీవించడానికి ఆయన ఎలాంటి రుగ్మతలు లేకుండా, చక్కని జీవనశైలి విధానాలను అవలంబించారని వారన్నారు. నారాయణ మృతి పట్ల ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఊస కోయిల రాజేశ్వరరావు, గంగుల రఘుబాబు, నాయకులు ఆడపు శివ నారాయణ, సతీష్ , నాగేశ్వరరావు తదితరులు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ ఆయన భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## సేవా అధ్యక్షురాలు వీసం రమ



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఇల్లందు ఏరియాలో ఘనంగా నిర్వహించుకోవాలని ఏరియా సేవాసమితి అధ్యక్షురాలు మీసం రమ పేర్కొన్నారు.సోమవారం ఏరియాలోని వై.సీ.ఓ.ఏ క్లబ్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రమ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా సమితి సభ్యులు, సేవా ట్రైనర్స్, సింగరేణి మహిళా ఉద్యోగులు, ఉద్యోగ కుటుంబ సభ్యులకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలు నిర్వహించడం జరుగుతుందని, కావున మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ జీవి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, సేవ సెక్రటరీ సులక్షణ, ఇతర సేవా మెంబర్స్, ట్రైనర్స్, సింగరేణి స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# ఆటోలకు కొత్త పోలీస్ స్టిక్కరింగ్





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి, ఇల్లందు పట్టణ పోలీసులు వారి ఆధ్వర్యంలో 420 ఆటోలకు కొత్త స్టిక్కరింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ కు కొత్త నెంబర్ తో పాటు డ్రైవర్, ఓనర్ వివరాలు బండి నెంబర్ తో పాటు అన్ని నోట్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆటో డ్రైవర్ లకు ప్రతి అడ్డా నుండి సీరియల్ ఇవ్వడం జరిగిందని,ఆటో కి ఇచ్చిన కొత్త నెంబర్ జిల్లాలో ఎక్కడ తిరిగినా గాని ఈ నెంబర్ ని మనం ఈజీగా ఐడెంటిపై చేసి గుర్తించగలం జరుగుతుందని తెలిపారు.కాబట్టి ప్రతి ఒక్క ఆటో డ్రైవరు కొత్త స్టిక్కర్ ఏర్పాటు చేసుకోవాలని ఎస్ హెచ్ ఓ కోరారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి

## అదనపు కలెక్టర్ వేణుగోపాల్





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీని బలోపేతం చేయండి

## ముదిగొండ నాగేశ్వరరావు 9వ వర్ధంతి సభలో సిపిఎం నాయకుల పిలుపు.




**భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్)–** సిపిఎం పార్టీని బలోపేతం చేయడమే స్వర్గీయ ముదిగొండ నాగేశ్వరరావుకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డిలు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు స్వర్గీయ ముదిగొండ నాగేశ్వరరావు 9వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా ముదిగొండ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు జి.ఎస్. శంకర్రావు, బిబిజి తిలక్ లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం, జరిగిన సభలో వారు మాట్లాడుతూ ముదిగొండ నాగేశ్వరరావు నిత్యం ప్రజా సమస్యలపై పనిచేసేవారని ,ప్రజలలో తలలో నాలికల ఉండేవారన్నారు. ఆనాడు ప్రజాశక్తి పత్రికను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లేందుకు మంచి కృషి చేసేవారన్నారు.నేడు దేశంలో విలువలు లేని రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని,దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రజలపై భారాలు మోపి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని,రోజురోజుకు పేదరికం ,నిరుద్యోగం, అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందుతుందన్నారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని అదే ముదిగొండ నాగేశ్వరరావు కు మనమిచ్చే నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు డి రాఘవయ్య ఎస్ భూపేంద్ర ఎస్ డి ఫిరోజ్ సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్ నారాయణ, మురళీకృష్ణ, జి రాధా, కుటుంబ సభ్యులు ధనలక్ష్మి, రాము తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పాఠశాలలను సందర్శించిన స్పెషల్ మానిటరింగ్ టీం సభ్యులు



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)** – మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, సెయింట్ ఆంథోనీస్ స్కూల్ లను సోమవారం స్పెషల్ మానిటరింగ్ టీం సభ్యులు సందర్శించారు. ప్రభుత్వ ఆదేశాలు జిల్లా విద్యాశాఖ అధికారి సూచనలతో 10వ తరగతి ఇంటర్నల్ మార్కులను పరిశీలించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ తెలిపారు. స్పెషల్ మానిటరింగ్ టీం వారు సందర్శించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి సూచనలతో పాఠశాలలను సందర్శించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్, స్పెషల్ మానిటరింగ్ టీం లీడర్ పి సంజీవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్, అందుకు సంబందించిన సంబంధించిన రిజిస్టర్ రికార్డులను పరిశీలించటం జరుగుతుందన్నారు. గతంలో టిం సభ్యులు ఇంటర్నల్ మార్క్స్‌ను పరిశీలించడం జరిగిందని, సోమవారం మరల ప్రభుత్వం ఆదేశించడంతో స్పెషల్ టీం సందర్శించడం జరుగుతుందని ఎంఈఓ జూంకిలాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ టీం లీడర్ పి సంజీవరావు, సబ్జెక్టు వారీగా టీం సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన వైరా ఎమ్మెల్యే

### ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్ట్ ల పాత్ర కీలకం

### జర్నలిస్ట్‌ల సేవలు మరువలేనివి ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – జూలూరుపాడు మండల జర్నలిస్ట్ సంఘం నూతన కార్యవర్గ సభ్యులను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్ట్ నూతన కమిటీ అధ్యక్షులు ఉరిమెళ్ళ పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులు మోదుగు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బండ్ల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి షేక్ సిద్ధిఖ్, కోశాధికారి సవడం వెంకటేశ్వర్లు, సంగం నాగరాజు, భూక్యా రత్న కుమార్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రచురించడంలో జర్నలిస్టు సోదరులు అంకితభావంతో పనిచేస్తారని, వారి సేవలు మరువలేనివని అన్నారు. జర్నలిస్ట్ లతొ తాను స్నేహం చేస్తానని, వారికి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడం కొరకు తనను ఏ సమయంలో నైనా సంప్రదించవచ్చునని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను జర్నలిస్ట్ మిత్రులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరు మధుసూదన్ రావు, పొన్నెకంటి సతీష్ కుమార్, వేల్పుల నరసింహారావు, మిరియాల కిరణ్ కుమార్, లచ్చు నాయక్, గోసు రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ పట్టణ మహాసభ



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)**– అశ్వారావుపేట నియోజకవర్గం మున్సిపాలిటీ ఆయన సందర్భంలో భాగంగా సోమవారం స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీ ఎదురుగా గల భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజలకు ఇచ్చిన నల్లమల్ల గిరిప్రసాద్ నగర్ లో అశ్వారావుపేట పట్టణ మహాసభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ సిపిఐ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు సిపిఐ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 58 మంది కౌన్సిల్ సభ్యులతో నూతన టౌన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. 13 మంది తో కార్యవర్గం ఏర్పాటు చేయటం జరిగింది. నూతన కమిటీలో అశ్వారావుపేట పట్టణ కార్యదర్శిగా గత కొంతకాలంగా పార్టీలో చురుకుగా పనిచేస్తున్న యువకుడు నూకవరపు విజయ్ కాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా సహాయ కార్యదర్శులుగా సయ్యద్ జాకీర్, జక్కం బలరాం, జోగి రాజులను ఎన్నుకున్నారు. చీపుర్ల సత్యవతిని కోశాధికారిగా ఎన్నుకోగా సయ్యద్ సలీం, గన్నిన రామకృష్ణ, గద్ద సూర్యకుమారి, బి చెన్నారావు, కలపాల రమేష్, షేక్ రిజ్వానా, షేక్ రసూల్ బి, జక్కం రమాదేవి లను టౌన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అశ్వారావుపేట టౌన్ లోని అన్ని శాఖల నుండి టౌన్ కౌన్సిల్ సభ్యులను ఈ సభలో ఎన్నుకున్నారు.

## దోపిడికి గురవుతున్న పిండ ప్రధాన క్రతువు భక్తులు





### భద్రాద్రిలో పూజారుల ఆగడాలను అరికట్టాలి

### దేవాదాయ శాఖ అధికారులు దృష్టి సారించాలి

### ఉన్నత అధికారులకు సామాజిక కార్యకర్త కర్నె రవి ఫిర్యాదు

**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)**– దక్షిణ అయోధ్యగా వైకుంఠ రాముడు పూజలు అందుకుంటున్న పవిత్ర భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రాంగణంలో కొందరు పూజారులు పిండ ప్రధాన క్రతువు భక్తులను పూజల పేరుతో నిలువు దోపిడీచేస్తున్నారని, సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. ఈ విషయంపై ఆయన సోమవారం జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఐటీడీఏ పీవో, రామాలయం ఈవో, పంచాయతీ ఈవోలకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కుటుంబ బంధాలకు ప్రతీకమైన పిండ ప్రధాన క్రతువు ను రామయ్య చెంతకు వచ్చి పవిత్ర గోదావరి నదిలో పిండ ప్రధానాలు వదిలితే చనిపోయిన వారికి ముక్తి లభిస్తుందని నమ్మకమని, దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రతినిత్యం భద్రాచలం వచ్చి పిండ ప్రధాన కార్యక్రమాన్నిపూజాలతో జరిపించుకోవడం ఆనవాయతిగా వస్తుందన్నారు. కానీ ఇక్కడ పూజారులు మాత్రం దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల వద్ద పూజల పేరుతో వేలకు వేలు వసూలు చేస్తూ చేతివాటం ప్రదర్శిస్తున్నారని, ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పిండ ప్రధానలను ఆసరాగా చేసుకొని కొంతమంది దేవాలయ అధికారులు, పూజారులు ఓ సంఘంగా ఏర్పడి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, ఇది ఏమిటని ప్రశ్నిస్తే భక్తులపైనే అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అడిగినంత ఇవ్వని వారిని వారికి పూజలు చేయకుండా ఆ ప్రాంతం నుండి వెళ్లగొట్టేంత పని చేస్తున్నారని రవి ఆరోపించారు. భద్రాద్రి రామాలయం సమీపంలో ఇంత జరుగుతున్న పట్టించుకోవాల్సిన ఆలయ ఈవో తనకేమి పట్టినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దేవాలయ అధికారులు అనధికార వసుళ్లపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పిండ ప్రధాన క్రతువు ప్రదేశాలలో నిర్దేశించిన పూజారుసుముల పట్టికల బోర్డులను ఏర్పాటు చేయాలని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. విషయంపై త్వరలోనే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రికి, దేవాదాయ ధర్మాదాయ కమిషనర్‌కు, ఫిర్యాదు చెయ్యనున్నట్లు కర్నె రవి పేర్కొన్నారు.

## పట్టుదలగా చదివి జీవితంలో వృద్ధి చెందాలి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలంఐటిడిఏ,సూర్య(మేజర్ న్యూస్)**– ఐఐటీలో సీటు రాగానే అంతటితో చదువు ఆపకుండా మంచివారితో స్నేహం చేసుకొని అనుకున్నది సాధించే వరకు పట్టుదలగా చదివి జీవితంలో స్థిరపడినప్పుడే చదివిన చదువుకి సార్థకత లభిస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్లో కుసుమంచి మండలం గోరీల పాడు తండా గ్రామానికి చెందిన తేజ వత్ సింధు గురుకులం కళాశాల భద్రాచలంలో ఎంపీసీ వరకు చదివి ఐఐటీలో 236 ర్యాంకు సాధించి తిరుపతిలో బీటెక్ చేయడానికి సీట్ సంపాదించిందని ఆయన అన్నారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఖమ్మంలో చదువు కున్నదని, ఇంటర్మీడియట్ సిఓ ఈ భద్రాచలం చదువుకొని నీట్ పరీక్ష రాసిందన్నారు. తేజ వత్ సింధు తల్లిదండ్రులు లక్ష్మి, పఖీయ నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన పిల్లల చదువుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయమని ఆయన తెలుపుతూ, మొదటి సంవత్సరం ఐఐటి చదవడానికి ప్రోత్సాహంగా రూ 50 వేలు చెక్కు ఆమె తల్లిదండ్రులకు అందించడం జరిగిందన్నారు. చెక్కు బాలిక తల్లిదండ్రులకు అందిస్తూ ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థిని విద్యార్థులకు తప్పనిసరిగా ప్రతిభను వారికి తెలియజేసి చదువుపట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తి నింపాలని, తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వేసులుబాటు చేసుకోవడానికి ఆన్లైన్లో ప్రైవేటుగా క్లాసులు నిర్వహించుకొని ఆర్థికంగా వెసులుబాటు కల్పించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, బాలిక తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విజన విభజన హామీ అయిన బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటును తుంగలో తొక్కిన బిజెపి భారత పార్టీలు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**– విభజన హామీ అయిన బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటును తుంగలో తొక్కేందుకు కారణమైన బీజేపీ, నాటి బీఆర్ఎస్ చర్యలను ప్రజలు ఖండించాలని అఖిలపక్ష నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ అత్యంతవెనుక బడిన గిరిజన నియోజక వర్గమైన ఇల్లందు అనాదిగా పాలకుల నిర్లక్ష్యానికి గురవుతుందని వారు వాపోయారు. గిరిజన యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక వలస కూలీలుగా మారుతున్నారని సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ నేత మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య, సిపిఐ జిల్లా నేత కే సారయ్య, సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి రాసుద్దీన్, టీ జే ఎస్ రాష్ట్ర నేత గోపగాని శంకర్రావు, జిల్లా టీడీపీ నేత ముద్రగడ వంశీలు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణా విభజన హామీలో ఉన్న బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటును గాలికి వదిలేశారన్నారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా వచ్చి రోళ్లపాడు లో సీతారామ ప్రాజెక్టు రిజర్వాయర్ కు శంకుస్థాపన చేసినాక జిల్లా మంత్రి ప్రాజెక్టు డిజైన్ మార్చి రెండు పంటలు పండే ప్రాంతానికి మూడు పంటల సాగుకు ఎత్తుకు పోయారని వారు విమర్శించారు. వర్షా ధారంగా ఉన్న గిరిజనప్రాంతం పై వివక్ష చూపారని అన్నారు. ఒకప్పటి సిరుల తల్లి సింగరేణి బొగ్గు నిలువలు అంతరించి పోయాయని , ఫారెస్ట్ ట్రైనింగ్ స్కూలు, ఇల్లందు రైల్వే స్టేషన్ ఎత్తివేత లక్షా 20 వేల జనాభా ఉన్న ప్రాంతం ఒకే మండలంగా ఉన్నదని, కొత్త మండలాల ఊసే లేదు, రెవెన్యూ డివిజన్ హామీ అటకెక్కిందన్నారు. ఇప్పటికైనా పాలక పక్షాలు ఇల్లందు అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, కొమరయ్య, వలి, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలో రాష్ట్రస్థాయి బంగారు పతకాలు



**గుండాల,సూర్య(మేజర్ న్యూస్)** – గుండాల ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుతున్న గుండెబోయిన ఇషిత, ఎస్కే ముబీనా ఆదివారం కొత్తగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటేపోటీలో బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎస్ గుండాల పాఠశాలలో విద్యార్థులకు, ట్రైనర్ మంకిడి సుధాకర్ కు సోమవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పార్వతమ్మ ,పాఠశాల హెచ్ఎం రమేష్ ,ఉపాధ్యాయులు శరత్ బాబు,రాజ్యలక్ష్మి ,వెన్నె , ప్రమీల గ్రామస్తులు తవిడిశెట్టి రాంబాబు, బత్తిని సారంగపాణి గామాలపాటి నగేష్, గుండెబోయిన లక్ష్మీనారాయణ ,ఎస్కే పాషా గ్రామస్తులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నీ విమర్శించే స్థాయి బీ అర్ ఎస్ నేతలకి లేదు

**–తెలుగుదేశం పార్టీ పెట్టిన రాజకీయ బిక్షతో పైకొచ్చిన వారే...**

**– సత్తుపల్లి టిడిపి శ్రేణులు**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** చంద్రబాబు గురించి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ చంద్రబాబు నాయుడు ని గత పదేళ్లుగా తెలంగాణలో అడుగు పెట్టనివ్వలేదని తెలంగాణ నుంచి తన్ని తరిమేసామని మితిమీరిన అహంకారపూ రిత వ్యాఖ్యలు చేయడం సరికాదు జగదీష్ రెడ్డి చంద్రబాబునాయుడు అనే వ్యక్తి ప్రపంచ స్థాయి వ్యక్తి మీలాంటి గల్లీ నాయకులకు చంద్రబాబు ని విమర్శించే స్థాయి లేదు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి తెలుగుదేశం పార్టీ తెలంగాణ నడిబొడ్డున పుట్టిన పార్టీ ఈ రోజు నీ పార్టీ అధినాయకుడు మరియు నీ పార్టీలో ఉన్న 80 శాతం మంది నాయకులు తెలుగుదేశం పార్టీ పెట్టిన రాజకీయ బిక్షతో పైకొచ్చిన వారే అది గుర్తుంచుకోని మాట్లాడితే బాగుంటుంది. తెలుగుదేశం పార్టీ సత్తా ఏమిటో గత అసెంబ్లీ ఎన్నికల్లో మీకు తెలిసింది అయినా కూడా మీ అహంకారం తగ్గలేదు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు మళ్ళీ చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు. ఈరోజుకు కూడా మీకు తెలుగుదేశం పార్టీ జెండాను చూసిన చంద్రబాబు నాయుడు పేరు విన్న మీకు హడలు పుడుతుంది. మొన్న మీరు చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు నాయుడు కి తెలుగుదేశం పార్టీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పొట్రూ వెంకటరామారావు, వినుకొండ.రమేష్, తిమ్మిడి.రాంబాబు, మల్లూరు. మోహన్,రాచర్ల.చందు, ఉండవల్లి.శ్రీకాంత్,శంకర్ పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పీఏ శ్రీనివాస్‌కి ఘన నివాళి

**– తీవ్ర దిగ్భ్రాంతికి గురైన బోనకల్ మండల కాంగ్రెస్ నాయకత్వం**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు తక్కేళ్లపల్లి శ్రీనివాసరావు సోమవారం ఉదయం ఖమ్మంలో గుండెపోటుతో మృతి చెందారు. శ్రీనివాస్ మృతి చెందినట్లు సమాచారం తెలియడంతో బోనకల్ మండల కాంగ్రెస్ నాయకత్వం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. వెంటనే స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు హుటాహుటిన ఖమ్మం లోని టీఎన్జీవోస్ కాలనీకి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతదేహాన్ని సందర్శించిన వారిలో టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ యువ నేత బీపీ నాయక్, మాజీ జడ్పీటీసీ సభ్యులు మోదుగు సుధీర్ బాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య భద్రు నాయక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మతోట జనప్రియ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరావు, సతీష్ లు వున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ... విధులు పట్ల అంకితభావంతో పనిచేసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు అందే విధంగా కృషి చేయడంలో పిఏ శ్రీనివాస్ కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఆయన లేని లోటు తీరని తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకత అలవర్చుకోవాలి ...

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, –పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి**

**–రాబోయే నెల రోజుల పాటు ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలి**

**–విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి,–టేకులపల్లి మోడల్ పాఠశాల, కళాశాల ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకత విద్యార్థులు అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలం, టేకులపల్లి గ్రామంలో పర్యటించి తెలంగాణ మోడల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుడిలా 10వ తరగతి విద్యార్థులకు కలెక్టర్ సోషల్ స్టడీస్ క్లాస్ తీసుకున్నారు. బెంగాల్ విభజన, ఇండియా మ్యాప్, వాతావరణం వంటి పలు అంశాలను కలెక్టర్, చాక్ పీస్ తో బోర్డుపై బొమ్మలు వేస్తూ విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకోవాలని, వాటి సాధన దిశగా నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకతను అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యా ర్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలె క్టర్ తెలిపారు. మనం వీక్ గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగు ్యలర్ గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు. తరగతి గదిలో బాగా చదివే పిల్లలు కొంత వెనుకబడిన పిల్లలకు సహాయం చేయాలని, ఇతరులకు మనం ఒక అంశాన్ని బోధిస్తే ఆ అంశం మనకు బాగా గుర్తుంటుందని అన్నారు.రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సమయమ లేచి చదువు కోవాలని అన్నారు. పెట్రోల్ లేకుండా కారు నడవడం ఎలా సాధ్యం కాదో, అదేవిధంగా ఖాళీ కడుపులతో ఉంటే చదువు మెదడుకు ఎక్కదని, విద్యార్థులు తప్పనిసరిగా బ్రేక్ ఫాస్ట్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని అన్నారు. జీవితంలో ఎదురు దెబ్బలు సహజమని, అట్టి పరిస్థితులను ఎదుర్కొని లక్ష్యం దిశగా కృషి చేసిన వారే విజయం సాధిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాలలో టాయిలెట్స్ ఎలా ఉంటున్నాయి, రెగ్యులర్ గా క్లీన్ చేస్తున్నారా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, స్నాక్స్ ఏం ఇస్తున్నారు మొదలగు వివరాలను కలెక్టర్ పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ కావాల్సిన వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, పెనుబల్లి మండల విద్యాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ సుధీర్, ఎంపిడిఓ అన్నపూర్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలను పరిష్కరించాలి

**– ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సోమవారం సత్తు పల్లి జె.వి.ఆర్ ఓసి గని మేనేజర్ రాజేశ్వరరావు ను కోరారు. జె.వి.ఆర్ ఓసి లో ఈపి ఆపరేటర్లు సర్వేడ్ ఆఫ్ దగ్గర్లో ఉన్న డంపర్లు నడపడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని చర్చించారు. నూతనంగా హెచ్.ఈ.ఎం.ఎం మిషనరీ కొనుగోలు చేయాలని కోరారు. ఐ.ఈ.డి నార్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని, సూపర్వైజర్ స్టాప్ పలు సమస్యల పరిష్కరించాలని, మహిళ ఉద్యోగులకు రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని, సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలని , క్రషర్స్ క్యాబిన్స్ మరమ్మతులు చేపించాలని , యాక్టింగ్ చేసే ఉద్యోగులకు యాక్టింగ్ మాస్టర్ వచ్చే విధంగా చూడాలని , ఉద్యోగులకు వాటర్ బాటిల్స్ ఇప్పించాలని తదితర సమస్యలపై దానిమీదలతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మేనేజర్ హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు ,గౌస్ , తీగల క్రాంతి కుమార్ , సీతారామరాజు ,రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , నాయకులు రాజశేఖర్ , సందీప్ , హరికుమార్ , చాంద్ , రఫీ , రామచందర్ , యాకూబ్ , మోహన్ , మురళి , నాగేందర్ , శ్రీధర్ , బాలకృష్ణ , రాము , ఉపేందర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# క్రాంతి జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు



**వైరాసూర్యమేజర్ న్యూస్:–** స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్య క్షతన వార్షికోత్సవ వేడుక జరి గింది. ఈ సందర్భంగా విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రా ంతి రవికుమార్ ముఖ్యఅ తిథిగా పాల్గొని. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మా విద్యాసంస్థను గ్రామీణ ప్రాంత ంలో స్థాపించినప్పటికీ, నిత్యం పిల్లలకు అందుబాటులో ఉండి, అపారమైన అనుభవం గల అధ్యాపకులతో విద్యను అందిస్తున్నామని, విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, కాలానికి తగిన విద్యా ప్రమాణాలు అందిస్తున్నామని, అయితే విద్యా విధానం పట్ల పాలకుల తీరు మారాలని అభిప్రాయపడ్డారు. మా విద్యార్థులు ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు తగిన సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ యూత్ ఫెస్టివల్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి వారికి బహుమతి ప్రధానోత్సవం చేశారు. అదేవిధంగా గత సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ప్రతి సంవత్సరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి షీల్డ్ అందజేశారు. విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పానీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అభినందించారు. విద్యార్థులు ఆట పాటలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, వాసిరెడ్డి సునీత, సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ పిఓ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణా రావు, వేణు, నరేంద్ర, నాగలక్ష్మి, రామకృష్ణ, విద్యార్థులు మరియు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజేఫ్ వినతి

- జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
-ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉంది
-అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
జర్నలిస్టుల సమస్యలను జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తానని అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉందని, దీనిపై ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి సమస్య సానుకూలంగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. కొత్త అక్రిడి టేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైంద న్నారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచే యాలని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రభుత్వ ఉద్యో గుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని విజ్ఞప్తి చేశారు. మహిళా జర్నలి స్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపా యం కల్పించాలన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానె ల్మెంట్లో చేర్చాలని కోరారు. ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజా గ్రీవెన్స్ కు ఎలక్ట్రా నిక్ మీడియాను అనుమతించకపోవడాన్ని ఆక్షేపించారు. ప్రజా ప్రభుత్వానికి తలవంపులు తెచ్చే ఈ పద్ధతి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల దయనీయ స్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకో వాలని, ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మోహన్ రావు, బాలకృష్ణ, సహాయ కార్యదర్శులు జక్కంపూడి కృష్ణ, నాగుల్ మీరా, నాయకులు పొరుపల్లి కృష్ణారావు, బంకా వెంకటేష్, వీసారపు అంజయ్య, చేబ్రోలు నారాయణ, జర్నలిస్టులు ఎస్ కె సుభాను, ఉపేందర్, ధనాలకోట రవికుమార్, వేలాద్రి, ఎల్. వీరారెడ్డి, ఇరుగు వెంకటేశ్వర్లు, పడిశాల మధుసూదన్ పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా నీలాద్రికి 25 ప్రత్యేక బస్సులు

- పెద్దలకు చార్జి 50 రూపాయలు ,పిల్లలకు చార్జి 30 రూపాయలు, -డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి .



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మహాశివరాత్రి సందర్భంగా సత్తుపల్లి నుండి నీలాద్రి కి 25 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు మహాశివరాత్రి రోజు అయిన ఈనెల 26న తెల్లవారుజామున 3:00 నుండి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి నుండి నీలాద్రి కి పెద్దలకు చార్జి 50 రూపాయలు పిల్లలకు చార్జి 30 రూపాయలుగా ఉన్నట్లు ఆమె తెలిపారు. భక్తుల రద్దీని బట్టి అవసరమైతే మరిన్ని బస్సులు నడిపే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆమె వివరించారు. సత్తుపల్లి నుండి కిష్టారం, లంకపల్లి, రామచంద్రపురం మీదుగా నీలాద్రి చేరుకుంటుందని అన్నారు. తిరుగు ప్రయాణం రామచంద్రాపురం, ఏరుగట్ల మీదుగా మండాలపాడు ద్వారా సత్తుపల్లి బస్సు చేరుకుంటుందని భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం నీలాద్రికి అదనపు బస్సులు నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో

# సెక్షన్ 163 BNSS యాక్ట్ అమలు: పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఈ నెల 27న నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 BNSS యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ది.25.02.2025 సాయంత్రం 6:00 గంటల నుండి ది. 27.02.2025 సాయంత్రం 6:00 గంటల వరకు ఆంక్షలు అమలులో వున్నందున ప్రజలు ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని పేర్కొన్నారు. అదేవిధంగా ఎవరూ రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరా దని సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా/ అతిక్రమించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా డబ్బు, మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయ భ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. ఎన్నికలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 BNSS యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ... పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు.పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

1. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం, ఊరేగింపులు చేయడం నిషేధం.
2. పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు,మారణాయుధాలతో సంచరించడం నిషేధం.
3. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు.
4. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం.
5 . వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం, చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధం.

# మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి: పోలీస్ కమిషనర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మార్చి 2 నుంచి ప్రారంభం కానున్న రంజాన్ ఉపవాస దీక్ష లను పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మసీదు (ఇంచార్జులు) ముస్లిం మత పెద్దలతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...మత సామరస్యానికి ప్రతీకగా ఖమ్మం జిల్లా వుందని, సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవిం చుకుంటూ మెలగడం జిల్లాలో మంచి సంప్రదాయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో రంజాన్ ఉపవాస దీక్షలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసుశాఖ దృష్టికి తీసుకురావాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసుశాఖ పక్షాన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చోరీ లు జరగకుండా సీసీఎస్ పోలీసులు, ఈవ్ టీజింగ్ జరగకుండా షీ టీమ్ బృందాలు అందుబాటులో వుండాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల అధికారి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా స్థానిక బోనకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కార్మిక శాఖ అదనపు కమిషనర్ ఇంద్రసేనారెడ్డి సోమవారం పరిశీలించారు. పోలింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రెవిన్యూ అధికారులకు వివరించారు ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా భరోసా కల్పించాలన్నారు. ఆయన వెంట తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు.


## పబ్లిక్ నోటీస్

నా ఆర్మీ నంబర్ 15414082Y, నా పేరు మాజీ నాయక్ జర్పుల ఈశ్వర్ బాబు, నా భార్య పేరు జర్పుల సునీత, నా కుమారుడు పేరు జర్పుల దీక్షిత్ మరియు పుట్టిన రోజు, 01-12-2009, నా ద్వితీయ కుమారుడు పేరు జర్పుల ప్రణీత్ మరియు పుట్టిన రోజు, 20-02-2012. పైన తెలుపబడిన నా కుటుంబ సభ్యుల వివరాలు ఆధార్ కార్డు, స్కూల్ సర్టిఫికెట్లు మరియు ఇతర సర్టిఫికెట్ల ద్వారా నిర్ధారించబడినవి.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

**-అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, -కలెక్టరేట్‌లో కార్యాలయాలు ఏర్పాటు చేసిన వివిధ శాఖలు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ భవనాల వివరాల నివేదికను అందించాలి**

**-ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టరేట్ లో కార్యాలయాలు ఏర్పాటు చేసిన వివిధ శాఖలు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ భవనాల వివరాల నివేదికను మంగళవారం సాయంత్రం లోగా అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన షేక్ అసీఫ్, తన కుమారుడు షేక్ సూరజ్ ను శ్రీ చైతన్య జూనియర్ కళాశాల లో చేర్పించి అనారోగ్య కారణంగా ఒక రోజులోనే ఇంటికి తిరిగి తీసుకొని వచ్చామని, కళాశాల వారు ఒక్క రోజుకు 15,500 ఫీజు కట్ చేసుకున్నారని, తనకు తన డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇంటర్మీడియేట్ జిల్లా అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.మధిర ప్రాంతానికి చెందిన కాటారపు జయరాజు తన





కుమార్తె ఇంటర్ చదువుతుందని జనన ధృవీకరణ పత్రం కోసం రెండు నెలల నుంచి తిరుగుతున్నానని, తన కుమార్తెకి త్వరగా బర్త్ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.పెనుబల్లి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కొర్సా ప్రభాకర్ తాము 1985 నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్నామని, 2022 లో తమకు మూడు ఎకరాల తొమ్మిది గుంటల భూమి ఆర్వోఎఫ్ఆర్ సర్వే వచ్చిందని, పట్టాదారు పాసు పుస్తకం మాత్రం ఒక ఎకరం 6 గుంటలకు మాత్రమే వచ్చిందని, మిగిలిన రెండు ఎకరాల మూడు గంటల భూమికి ఆర్వోఎఫ్ఆర్ పట్టా పాస్ బుక్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ పెనుబల్లికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -నీటి విడుదల షెడ్యూల్ పై రైతులకు ముందుగా సమాచారం అందించాలి**

**-రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి**

**-పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రైతుల పంట పొలాలకు సాగు నీటి విడుదల సమయంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో పర్యటించి వ్యవసాయ పొలాల వెంబడి రెండు కిలోమీటర్ల వరకు నడుస్తూ రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాగు నీటి విడుదల షెడ్యూల్ ను సంబంధిత ఆయకట్టు రైతులకు ముందుగానే సమాచారం అందించాలని అధికారులకు తెలిపారు. టెయిల్ ఎండ్ విధానంలో సాగునీరు సరఫరా జరగాలని ముందుగా చివరి ఆయకట్టు ప్రాంతాలకు నీరు విడుదల కావాలని అన్నారు. మండలంలో రైతులకు అవసరమైన మేర యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సహకార సంఘం వద్ద యూరియా నిల్వలు ఉండాలని, ఎప్పటికప్పుడు నిల్వలను పరిశీలిస్తూ స్టాక్ విషయమై పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పెద్ద రైతులతో ఇతర రైతులకు సాగు పద్ధతులు, వ్యవసాయ అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు లాభసాటి పంట సాగు చేయాలని అన్నారు. వ్యవసాయంతో పాటు పాడి పశువులు పెంచుకుంటే మనకు ఆదాయం లభిస్తుందని కలెక్టర్ సూచించారు.రైతుల పిల్లలు ఎక్కడ చదువుతున్నారు, గ్రామంలో త్రాగునీటి సరఫరా, పాఠశాల, ఆసుపత్రి పనితీరు ఎలా ఉన్నది మొదలగు వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ వాసంతి, వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస రెడ్డి, పెనుబల్లి మండల తహసీల్దార్ జి. సుధీర్, ఎంపిడిఓ డి. అన్నపూర్ణ, మండల వ్యవసాయ అధికారి ప్రసాద్, శ్రీనివాస్, ఇర్రిగేషన్ ఏఇ ఖాదర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పశుపోషణ పై రైతులు జాగ్రత్తలు వహించాలి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

పశుపోషణపై రైతులు జాగ్రత్తలు వహించాలని మండల పశు వైద్యాధికారి డా. అన్వేష్ అన్నారు. సోమవారం మండల పరిధి లోని రాపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ వైరా వారి ఆధ్వ ర్యంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేలు జాతి దూడల ప్రదర్శన, ఉచిత నట్టలనివారణ మందులు పంపిణీ చేశారు. అధిక దిగుబడి నిచ్చే పాల ఉత్పత్తి దారులకు పాలపోటీలు నిర్వహించి వారికి



ఉచిత మినరల్ మిక్చర్ కాల్షియం టానిక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ మోతుకూరి వెంకటేశ్వర్లు, వెటర్నరీ సిబ్బంది నాగేంద్ర కుమార్, రవికృష్ణ, గ్రామ పశుమిత్ర బంధం త్రివేణి, గోపాల మిత్రలు నాగులు మీరా వాసు నాగేశ్వరరావు, ప్రవీణ్, సురేష్ లు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు

**- రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ**

**-మార్చిలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా మహాసభలు**

**- 28 నుంచి సభ్యత్వ పునరుద్ధరణ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జర్నలిస్టుల సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తుందని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ ఆరోపించారు. అక్రిడేషన్లు, ఇండ్ల స్థలాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్నాయని ఆయన తెలిపారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) స్టీరింగ్ కమిటీ సమావేశం సోమవారం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఖమ్మం లో జరిగింది. ఈ సమావేశంలో రాంనారాయణ మాట్లాడుతూ, ఒక పక్క జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే మరో పక్క సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేయాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాజీ ధోరణిని అవలంభించబోదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా అక్రిడేషన్ల విషయంలో ఒక నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. హెల్త్ కార్డుల సమస్య కూడా పెండింగ్ లో ఉందని పలువురు జర్నలిస్టులు సరైన సమయంలో వైద్యం అందక ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా మహాసభలను మార్చి చివరి వారంలో వైరాలో నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. దీనితో పాటు మాటేటి వేణుగోపాల్ కన్వీనర్ గా క్రమశిక్షణ కమిటీని, మైసా పాపారావు కన్వీనర్ గా, సభ్యత్వ స్క్రూట్నీ కమిటీని ఏనుగు వెంకటేటేశ్వరరావు కన్వీనర్ మహాసభల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లాలోని పలువురు జర్నలిస్టులను ఈ కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో పోరాట కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర బాధ్యులు నర్వనేని వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, జిల్లా కోశాధికారి శివానంద, ఖమ్మం నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి24) మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పథకమును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని త్వరిత గతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ శాఖఈఈ శ్రీనివాస్ కోరారు.సోమవారం కారేపల్లి మండలం కొత్త తండ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ అవగాహన సదస్సులో ఈఈ శ్రీనివాస్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కింద కొత్త తండ గ్రామం లోని అర్హత గల కుటుంబానికి ఒకరికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.రూ. 5 లక్షలతో ఇల్లు ఎలా నిర్మించుకోవచ్చో పూర్తి వివరాలతో తెలియజేశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరిపే స్థలాన్ని అధికారులు పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.సురేందర్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ జీపీ కార్యదర్శి హరి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ ముగింపు జయంతి వేడుకలు

## -హాజరైన ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యేకోరం కనకయ్య





**ఇల్లందు టౌన్,సూర్య, (మేజర్ న్యూస్)-**

సత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ ముగింపు జయంతి వేడుకలను ఇల్లందు జే కే బ్లాక్ డైమండ్ స్టేడియంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత ఇల్లందు పట్టణం విధుల గుండా బంజారా మహిళలు నృత్యాలు చేస్తుండగా, పురుషులు జెండా లతో వీధుల గుండా నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు. అనంతరం మహా బోగ్ బండారు పూజ కార్యక్రమం జరిగింది. ఈపూజా కార్యక్ర మంలో ఎంపీ బలరాం నాయక్ శాసనసభ్యులు కోరం కనకయ్య, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు డిఎస్పి చంద్రబాను పాల్గొన్నారు. అనంతరం జరిగిన సత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ముగింపు సద్భావన సభలో ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ జగద్గురు సేవాలాల్ జయంతి వేడుక సందర్భంలోను పిల్లల పుట్టినరోజు సందర్భంలోనూ, పండగల సందర్భం లోనూ ఆచార వ్యవహారాలకు సంబంధించి బంజారా డ్రస్సులను ధరింపజేయాలని ఆయన బంజారా కుటుంబాలను కోరారు. బంజారా బిడ్డలు కోరిన విధంగా బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ గుడిని ఇల్లందులోనిర్మించేందుకు తప్పకుండా కృషి చేస్తానని అన్నారు. సద్గురు సంతు సేవలాల్ మహారాజ్ గుడి మధ్యప్రదేశ్,గుజరాత్, రాజస్థాన్ చాలా రాష్ట్రాలలో చూశాను. ప్రతి ఏటా జరిగే మహారాజ్ సేవాలాల్ జయంతి సందర్భంగా ఎన్ని పనులు ఉన్నా అన్ని మండలాల నుంచి ఈ కార్యక్రమానికి రావాలని ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లంబాడీల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 15వ తారీఖున సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించి మంచి కార్యక్ర



మానికి పూనుకున్నదన్నారు. ప్రపంచంలో భారత దేశంలో లంబాడి బంజారాజాతుల వారు కొండల్లో కోనల్లో సంచార జీవులుగా నివసిస్తూ బతుకే వారిని, బ్రిటిష్ వారికి ఆయుధాలు మందుగుండ్లు సరఫరా చేసే బానిసలుగా ఉండేవారని అలాంటి బంజారా బిడ్డలను ఒక దగ్గరకు చేర్చి నాగరికత నేర్పి మిగతా వారితో పోటీపడే విధంగా సందేశాలను ఇచ్చి తీర్చిదిద్దిన సద్గురు సేవాలాల్ ఆరాధ్య దేవంగా దేవుడుగా బంజారాలచే పిలవబడ్డాడని తెలిపారు. విద్యా,వైద్యం వ్యవసాయం,తోపాటు ప్రతి గూడెం తండాలు అభివృద్ధి చెందే విధంగా కృషిచేసిన మహానీయుడు శ్రీ జగద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ అని తెలిపారు. అలాంటి మహనీయుని జయంతిని లంబాడీలు ప్రతి ఒక్కరు గొప్ప పర్వదినంగా పండగ జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, బొల్ల సూర్యం, మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్ ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, బాలాజీ నగర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పాయం స్వాతి, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, హరి హర క్షేత్రం ఆలయ డైరెక్టర్ పద్మావతి,ఇల్లందు పట్టణ నాయకురాలు చిల్లా విజయభారతి, మడుగు వెంకటలక్ష్మి, బానోత్ శారద, ఝాన్సీ, సరోజ, సిదిమల్ల మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, ఇల్లందు పట్టణ సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ అఖిల, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాటి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సుజాతానగర్ చెక్ డ్యాంలు పదిలమేనా!! ....?




**సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్)-**

ప్రవాహానికి అడ్డుకట్ట వేసి భూగర్భ జలాలు పెంచాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. నాసిరకం పనులతో చెక్ డ్యాం నిర్మాణాలు తెగి నీళ్లతో పాటే నిధులూ కొట్టుకుపోతున్న సందర్భాలు లేకపోలేదు. చెక్ డ్యాం నిర్మాణ పనులను కాం ట్రాక్టర్లకు అప్పగిస్తున్న అధికారులు పర్య వేక్షణ బాధ్యతలు మర వడంతో కలకాలం ఉండాల్సిన నిర్మాణాలు మూ ణ్నాళ్ల ము చ్చటగా మారుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజా తనగర్ మండలంలో ఇటీవల కాలంలో మూడు చెక్ డ్యాంల నిర్మాణం పనులు జరుగుతున్నాయి. మూడు పనులను ఒకే కాం ట్రాక్టర్ నిర్మిస్తు న్నాడు. దాదాపు రూ 13 కోట్లతో జరుగ ుతున్న పనులపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. వాగులో నిర్మిస్తున్న చెక్ డ్యాంకు అదే వాగులో లభ్యమయ్యే ఇసుకతో నిర్మాణాలు చేపడు తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాగులో లభ్యమయ్యే ఇసుకలో ఒండ్రు మట్టి కలిసి ఎర్రగా ఉంటుంది. దీంతో నిర్మాణాలు చేపడితే కొద్ది కాలానికే పగుళ్లు వస్తాయని నిపుణులు అభిప్రాయపడు తున్నారు. రిటైనింగ్ వాల్ ఎలైన్మెంట్ సరిగా లేకపోవడం తో దానిపై సిమెంట్ ప్లాస్టింగ్ చేస్తూ సరి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. కాంక్రీటు మిక్సింగ్ ఇసుక, సిమెంట్,కంకర నిష్పత్తి లో సైతం అనుమానాలు లేకపోలేదు .కాంట్రాక్టర్ నిర్మాణ ఖర్చులు తగ్గించుకోవాల నే ధ్యేయంగా ఇష్టా రీతిగా పనిచేస్తున్నా అధికారులు పట్టించుకోవట్లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. నిర్మాణ అనుభవం లేని కాంట్రాక్టర్ కు ఒకటి కంటే ఎక్కువ నిర్మాణాలు కట్టబెట్టడంతో నాణ్యత ప్రశ్నార్థకంగా మారిందన్న వాదనలు వినిపిస్తు న్నాయి. రాష్ట్రంలో చెక్ డ్యాం నిర్మాణాల ప్రగతి ,వెచ్చించిన నిధ ులపై ఇటీవల హైదరాబాద్లో నీటిపారుదల శాఖ అధి కారులతో సమీక్షించారు. నిర్మాణాల్లో చోటుచేసుకున్న అక్ర మాలపై విచారణ జరపాలని ఆదేశాలిచ్చారు. ఇదే తరహాలో సుజాత నగర్ మండలంలో నిర్మాణాలు జరుపు కుంటున్న మూడు చెక్ డ్యాంలపై కుడా విచారణ జరిపితే మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# ద్విచక్ర వాహనాలు దగ్ధం...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండల కేంద్రంలో రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధమైన సంఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నపురెడ్డి పల్లి ఎస్సీ కాలనీకి చెందిన సంఘసాని రాఘవులు ఇంటి ఆవరణంలోని రేకుల షెడ్డు లో యాక్టివా, టీవీఎస్ ద్విచక్ర వాహనాలు నిలిపి ఉన్నాయి ఆదివారం అర్ధరాత్రి అకస్మాత్తుగా మంటలు రావటంతో చూడగా షెడ్డు లో ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధమైపోయాయి. చుట్టుపక్కల వారు నీళ్లు చల్లి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆ రెండు ద్విచక్ర వాహనాల విలువ సుమారు రూ 1 లక్ష ఉం టుంది. బాధితుడు ద్విచక్ర వాహనాలు దగ్ధమైన కారణాలు తెలియక అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ ప్రసాద్ సంఘ టన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

# డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్

## -కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ కుమార్

## -5గురు ఆటో డ్రైవర్లకు లెర్నింగ్ లైసెన్స్



**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**

కొత్తగూడెం పట్టణంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలు నడుపు తున్న అయిదు గురు డ్రైవర్లకు జిల్లా రవాణా శాఖ అధి కారి వెంకటరమణ ఆధ్వర్యంలో సోమ వారం లెర్నింగ్ లైసెన్స్ లను ఇప్పించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు అదేవిధంగా డిఎస్పీ రెహమాన్ సూచనలతో కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే లైసెన్సులు లేకుండా ఆటోలను నడుపుతున్న రామవరం, సూపర్ బజార్, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ అడ్డాలకు చెందిన డ్రైవింగ్ లైసెన్సులు పొందడానికి అర్హతలు కలిగి ఉండి లైసెన్సులు తీసుకోకుండా వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిసున్నట్లు వెల్లడించారు.

# ప్రముఖ కోజెంట్ e - సర్వీసెస్‌కి 7 గురు ఆర్జేసి డిగ్రీ విద్యార్థుల ఎంపిక






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రముఖ సర్వీసెస్ సంస్థ కోజెంట్ e - సర్వీసెస్ యస్.బి.ఐ.టి లో నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్ కు ఆర్జేసి డిగ్రీ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు దీటు గా డిగ్రీ విద్యార్థులకు యాక్సిస్ బ్యాంక్‌కు అనుబంధంగా వర్చువల్ బ్యాంకర్ పోస్ట్ లకు , అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించి వారి భవిష్యత్తుకు ఆలంబనగా ఉద్యోగ కల్పన చేకూ ర్చాలనేదే తమ సంకల్పం అని ఆయన తెలిపారు.ఖమ్మం లో ఏ డిగ్రీ కళాశాలకు సాధ్యం కాని విదంగా మా కళాశాల విద్యార్థులు ప్లేసెమెంట్ సాధించడం సంతోషం కలిగిందని ఆయన తెలియజేసారు.కంపెని హెచ్ ఆర్ మేనేజర్ ప్రబీష్ ఆధ్వర్యంలో వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట గ్రూప్ డిస్కషన్ అనంతరం చివరి హెచ్. ఆర్. రౌండ్లో 7 గురు విద్యార్థులు ఉద్యోగ అర్హత సాధించారని కళాశాల డైరెక్టర్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తమ డిగ్రీ ముగిసిన వెంటనే యాక్సిస్ బ్యాంక్ బెంగుళూరులో రిపోర్ట్ చేయాలనీ సంవత్సరానికి 260000/(రెండు లక్షల అరవై వేల రూపాయలు) ఆదాయం పొందుతారని ఆమె తెలిపారు.తమ కళాశాల విద్యార్థులు డిగ్రీ చివరి సంవత్సరములోనే వర్చువల్ బ్యాంకర్ ఉద్యోగలకు ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని తెలిపారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ట్రైనింగ్ తోపాటు అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపికవ్వడం ఎంతో ఆనంద దాయకమని, ఇప్పటి వరకు తమ కళాశాల నుండి ఏంతో మంది విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని దీనికి కృషి చేస్తున్న అధ్యాపక బృందానికి, ప్రత్యేక కృత్ఙతలు తెలియజేసారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ. లింగయ్య, టి పి. ఒ కే. ఆంజనేయులు, ఏ సునంద, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులన్నీ అదే రోజు పరిష్కారమయ్యేలా చూడాలని ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య అధికారులకు సూచించారు సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు నోట్ చేసుకున్నటువంటి సిస్టం ఆపరేటర్స్ అందరూ ఏ రోజు వచ్చిన దరఖాస్తులు ఆ రోజే సంబంధిత సెక్షన్ లో అందజేయాలని చెప్పారు కార్యక్రమంలో 60 వ డివిజన్లో రోడ్లు డ్రైనేజీలు కావాలని దరఖాస్తు రాగా అది ఇంజనీరింగ్ అధికారులకు ఇచ్చి ఆ డివిజన్ కి వెళ్లి పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులకు చెప్పారు.19 డివిజన్లో న్యూ టాప్ కనెక్షన్ కావాలని అప్లికేషన్ ఇవ్వగా అది ఈరోజు ఆ డివిజన్ సంబంధించిన వర్క్ ఇన్స్పెక్టర్ ని పంపి పరిశీలించాలని అన్నారు.డివిజన్ 2 లో ఎలక్ట్రిక్ పోల్స్ కావాలని ఒక దరఖాస్తు ఇవ్వగా అక్కడ ఏమేమి అవసరం అవుతాయో వెళ్లి పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు ముస్తఫా నగర్ లో ఒక ఇంటి యజమాని తమ ఇంటికి రెండు టాక్స్ లు వస్తున్నాయని దరఖాస్తు ఇవ్వగా అది తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ ఆఫీసర్ కి చెప్పారు. అంతే ఇంటి నెంబర్ కరెక్షన్ కి రెండు దరఖాస్తులు రాగా ఫీల్డ్ విసిట్ చేసి అవి పరిష్కారం అయ్యేలా చూడాలని రెవెన్యూ అధికారులు ఆదేశిం చారు.ఒక డిజేబుల్ పర్సన్ వచ్చి తమకు ఉపాధి కల్పించాలని అభ్యర్ధన ఇవ్వగా టిఎంసి ని పిలిచి ఆ వ్యక్తికి టిఎల్ఎఫ్ తరఫున జిరాక్స్ షాప్ ఏర్పాటు చేసుకునేలా చూడాలని కి చెప్పారు.

# శివరాత్రికి ముస్తాబవుతున్న శివాలయాలు

**-పుల్లయ్య బంజార రోడ్ లో అప్పయ్య దేవాలయ ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు**

**కల్లూరు ఫిబ్రవరి 24 (సూర్య న్యూస్):**



కోనేరు పరిశీలిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమిషనర్



కల్లూరు అప్పయ్య గుడి



ఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేశ్వరరావు

ఫిబ్రవరి 26న జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు మండలంలోని దేవాలయాలు ముస్తాబవుతున్నాయి. భక్తుల సౌకర్యార్థం తిరునాళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎం వీరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేశ్వరరావు,ఈవో ఎస్ వి డి ప్రసాద్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.చారిత్రికమైన కాకతీయులనాటి ఆలయంఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేశ్వరరావు 11వ శతాబ్దంలో కాకతీయుల కాలంనాటి చారిత్రికమైన చరిత్ర కలిగిన అప్పయ్య స్వామి ఆలయం ఒకటి. దశాబ్దాల పాటు భక్తులచే పూజలు అందుకుంటున్న అయ్యప్ప ఆలయానికి ప్రత్యేక స్థానం ఉంది. అటువంటి చరిత్ర కలిగిన శివాలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు. శివరాత్రికి మూడు రోజులపాటు జరిగే జాతరకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శివానుగ్రహం పొందాలని కోరుకున్నట్టు తెలిపారు. లింగాకారంలో వెలసిన స్వామివారికి అభిషేకం చేసినట్లయితే కోరిన కోరికలు నెరవేరతాయని భక్తుల నమ్మకం. ఆలయాన్ని దర్శించు కోవడానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తిరునాళ్లకు వచ్చే భక్తులు భక్తి శ్రద్ధలతో కమిటీ నియమ నిబంధనలు పాటిస్తూ పూజా కార్యక్రమాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తిరునాళ్లకు వచ్చే పిల్లలు, పెద్దలను అలరించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి టివి వితరణ...

**-అచ్యుత్‌కు అభినందనలు...**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రానికి డిస్టిక్ ఎన్ అర్ ఐ ఫౌండేషన్ వారు ఎల్ ఈ డీ టివి ని డైరెక్టర్ అర్. అచ్యుత్,సిడిపిఓ కమలప్రియ చేతుల మీదగా ఆ చిన్నారులకు అందించారు.రోజురోజు పెరుగుతున్న సాంకేతిక విద్యను అంది పుచ్చుకోవటానికి సాంకేతిక మాధ్యమాలు దోహద పడతాయని,టివి ద్వారా ప్రసారమయ్యే మంచి కార్యక్రమాలు సమాజ పట్ల అవగాహన కల్పిస్తాయని కమల ప్రియ అభిప్రాయపడ్డారు.డిస్ట్రిక్ట్ ఎన్ అర్ ఐ వారు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని ఆ ఫౌండేషన్ సంస్థ డైరెక్టర్ గా అన్నవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్. అచ్యుత్ వుండటం చాలా సంతోషం అన్నారు.అచ్యుత్ సహకారంతో 20వేల విలువ గల్ల ఎల్ ఈ డీ టివి తో పాటు విద్యార్థులకు(చిన్నారులకు) ప్లేట్స్,గ్లాస్లు అందించిన సందర్భంగా ఆయనను గ్రామస్తులు, ఐ సి డి సి సిబ్బంది,పేరెంట్ కమిటి వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిడిపిఓ ఉష రాణి,ఉపాధ్యాయులు బాల ఏసు, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి,కార్యకర్త పుష్పవతి తదితరులు పాల్గొని ఫౌండేషన్ వారికి కృతజ్ఞలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యండి

**-సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన రైతులు**

**కల్లూరు ఫిబ్రవరి24(సూర్య న్యూస్):**



మండల పరిధిలో హను మా తండా, వాచ్యానాయక్ తండా గ్రామపంచాయతీ లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో రెండు గ్రామాలకు చెందిన రైతులు సబ్ కలెక్టర్ ని మర్యాదపురంగా కలిసి వినతిపత్రం అందజేశారు. రైతుల అవసరత,అభ్యర్ధన మేరకు సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ ధాన్యం కొలుగోలు కేంద్రం ఏర్పాటుకు సహకరిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ సాకారంతో రెండు గ్రామపంచాయతీ లలో దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తారని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సహకరిస్తున్న ఎమ్మెల్యేకు ,సబ్ కలెక్టర్ కు ఈ సందర్భంగా రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా శివకుమార్ నాయక్,భానోత్ పంతులు,భానోత్ లాల్ సింగ్ ,గుగులోత్ హనుమ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాలను పూర్తిస్థాయిలో అందించి రైతులను ఆదుకోవాలి

**-సాగునీటికై అన్నదాతల ధర్నా**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**



సాగర్ జలాలు పూర్తిస్థా యిలో అందించి రైతులను ఆదుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు ఎన్ఎస్పి అధికారులను కోరారు. సాగునీటిని పూర్తిస్థాయిలో అందించి తమ పంటలను కాపాడాలని అన్నదాతలు సోమవారం మండల కేంద్రంలోని జగ్గయ్యపేట-వైరా ప్రధాన రహదారిలోని పంచాయతీ కార్యాలయం ఎదుట రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. ఎన్ఎస్పి అధికారులు వారాబంధి పెట్టడం వల్ల నారాయణపురం మైనర్ కాలువకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు సరిపడా అందకపోతే మొక్కజొన్న పంటలు నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. వారాబందీ ఎత్తివేసి పంటలకు సక్రమంగా సాగునీరు అందించాలని ఆయన తెలిపారు. వెంటనే స్పందించిన ఎన్ఎస్పి అధికారులు ధర్నా చేస్తున్న రైతుల వద్దకు చేరుకొని నారాయణపురం మైనర్ కాలువ చివరి సాగు భూములకు సాగునీటీ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు,కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, ఉప్పర శీను, సిపిఎం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీ.ఎం భట్టి విక్రమార్క పి.ఏ శ్రీనివాస్ మృత దేహానికి నివాళులు

**- అర్పించిన టి.జి ఓ అద్యక్షులు కస్తాల సత్యనారాయణ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వ్యక్తిగత సహాయకుడు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సీనియర్ సహాయకుడు తక్కెల్లపల్లి శ్రీనివాస్ రావు మృత దేహానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి మోదుగు వేలా ద్రి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,శ్రీనివాస్ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాం తికి గురి చేసిందని ,ఖమ్మం జిల్లా ఉద్యోగులు సంక్షేమం కోసం ఎప్పుడు వెళ్ళినా సంఘ నాయకులకు ఉద్యోగులకు అండగా ఉండేవారనీ తెలం గాణ ఉద్యమంలో ఎన్జీవో నాయకుడుగా ఉండి అనేక ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందన్నారు. ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. వారి కుటుంబానికి టి.జీ.ఓ అసోషియేషన్ అండగా ఉంటుందన్నారు. శ్రీనివాస్ భౌతిక కాయానికి జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి టి.జీ. ఓ ఉమెన్ వింగ్ అధ్యక్షరాలు జి. ఉషాశ్రీ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాష్ట్ర అధ్యక్షులు మన్యం రమేష్ టీజీవో హౌస్ బిల్డింగ్స్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజ య్ కుమార్ టి.జీ. ఓ అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజ రర్ శేషు ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు నివాళులు అర్పించారు.

# మహాశివరాత్రి సందర్భంగా రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి సందర్భంగా రెండు రాష్ట్రాల స్థాయి అనగా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రం స్థాయిలో దాతల సహకారంతో 26,27,28, తేదీల్లో కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొన్నారు. మొదటి బహుమతి 25000, రెండవ బహుమతి 20,000, మూడో బహుమతి 15,000, నాలుగో బహుమతి 12,000, ఐదో బహుమతి 8,000, ఆరో బహుమతి 6,000 వేల రూపాయలు గెలుపొందిన వారికి అందజేయనున్నట్లు తెలిపారు. ఎంట్రీలకు సంబంధించిన వివరాలను జి.సత్యనారాయణ రెడ్డి 9908438525, కే 9603488095,పి.రాంబాబు 9963852487. ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఎంట్రీలను 25వ తారీకు సాయంత్రం నాలుగు గంటల లోపల పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అన్నం పిచ్చిరెడ్డి, పెద్దమల్ల మోహన్ రావు, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్ర య్య సూచించారు.మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం జరిగిన మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ...మండలం లోని అన్ని గ్రామాలలో జరిగే పనులను యుద ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. రానున్న వేసవి లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు ఎండదెబ్బకు గురి కాకుండా వారిని చైతన్యం చేయాలని సూచించారు. ప్రజాపాలన లో వచ్చిన ఫిర్యాదుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాల్సినవి ఉంటే వెంటనే చేయగలరని సూచించారు. ఈ -సమావేశంలో మండల పంచాయతీ అధికారి శివ. వైద్యాధికారులు.డాక్టర్ శ్రావణ్ కుమార్ డాక్టర్ గీత. వివిధ శాఖల అధికారులు కె. రామారావు,పి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నేత కారంపుడి సూర్యనారాయణ మృతి..

### -నివాళులర్పించిన సిపిఎం నాయకులు



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి24) మండలం గాంధీనగర్ సిపిఎం సీనియర్ నాయకులు కారంపూడి సూర్యనారాయణ (55) గుండె పోటు తో సోమవారం ఖమ్మంలో ఆసుపత్రిలో మృతి చెందారు.ఆయన మృతదేహాన్ని గాంధీనగర్ తీసుక వచ్చారు. సూర్యనారాయణ మృతదేహం పై పార్టీ జెండాను కప్పి నివాళ్ళు అర్పించారు. మృతునికి భార్య పద్మ,నలుగురు కుమార్తెలు ఉన్నారు.నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, మం డల నాయకులు వజ్జా రామారావు, కేసగాని ఉపేందర్, ఏన్కూరు మండల పార్టీ నాయకులు గుడ్ల వెంకటేశ్వర్లు , పుల్లూరు వెంకటే శ్వర్లు.గాంధీనగర్ శాఖ కార్యదర్శి ఈసం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కేసగాని రామ్మూర్తి, గ్రామపెద్దలు ఎరిపోతు ముత్యం, కర్నాటి సీతారాములు, సింగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## నాయబ్ తహశీల్దార్‌గా కె లక్ష్మి బాధ్యతలు స్వీకరణ



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–

ముదిగొండ మండల నూతన డిప్యూటీ తహశీల్దార్‌గా కె లక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో సింగరేణి తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవవచ్చు అని సూచించారు అలాగే మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ.. రెవెన్యూ పరమైన సమస్యలతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు

## విద్యార్థుల కనీస సామార్థ్యాల పెంపు కోసం ఏఐ విద్య

### -సింగారెడ్డిపాలెం పాఠశాలలో నూతనంగా ప్రారంభం

### -జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక స్థాయిలో చదువుతున్న విద్యార్థులలో కనీస అభ్యసన సామార్థ్యాలను పెంచేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విద్య ను ప్రవేశపెట్టినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్ శర్మ అన్నారు. మండలం లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం డీఈవో చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...1 వ తరగతి నుంచి 5 వరకు ఈ విద్య ను అందించనున్నట్లు తెలిపారు.విద్యార్థులకు అవసరమైన టీచింగ్ ను ఇచ్చేందుకు ఇప్పటికే ఉపాధ్యాయులకు శిక్షణ ను కూడ అందించినట్లు తెలిపారు. తొలి విడతగా ఖమ్మం ఉమ్మడి జిల్లాలో 12 పాఠశాలలో ఈ విద్య ను పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పాఠశాలకు ఇంటర్నెట్ సౌకర్యం తో పాటు ఐదు కంప్యూటర్లు ఏర్పాటు చేసున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి అభ్యాసన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులలో చదవటం రాయడం లెక్క చేయడం వంటి సామర్థ్యాలు పెంపొందించేందుకు ఏఐ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతమైన తర్వాత ఈ విధానమును అన్ని పాఠశాలలో అమలు చేసేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ మార్నిటరింగ్ అధికారి రవి కుమార్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం గోపగాని రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ బి నాగమణి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు హరి శ్రీనివాస్,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్కార్డులు తొలిగించిన వారిని సస్పెండ్ చేయాలి

### -బాధితులు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

తమ రేషన్ కార్డులను అక్రమంగా తొలిగించారని...వారి ని సస్పెండ్ చేయాలని బాధితులు తహశీల్ కార్యాలయం వద్ద శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మండలం లోని బైరవునిపల్లి గ్రామంలో మల్లెబోయిన రాధిక మరియు బాలిన పుష్ప ల కుటుంబాలకు చెందిన రేషన్ కార్డులను అక్రమంగా తొలిగించారని సోమవారం తహశీల్దార్ మాణిక్ రావు తో వాగ్వివాదం కు దిగారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా...ఎవరూ దరఖాస్తు చేయకుండా రేషన్ కార్డులను ఎందుకు తొలిగించారో..ఎవరూ తొలిగించారో సమగ్ర విచారణ నిర్వహించి వారిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.రేషన్ కార్డులు లేకపోవటంతో మా పిల్లలకు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు వీలు లేకుండా ఉందని అగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యుల పై చర్యలు తీసుకునే వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని భీష్మించుకున్నారు. పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి

### - ఖమ్మం కలెక్టరేట్ ప్రజావాణిలో బాధితులు వినతి



వైరాసూర్యమేజర్ న్యూస్::–

తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ బాధితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే న్యాయం చేయాలని, అగ్రిగోల్డ్ సంస్థల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ 1996లో ప్రారంభించబడిందని, అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్లు చేస్తే ఎక్కువ లాభాలు వుంటాయని నమ్మించి, డిపాజిట్లు పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో దాదాపు 5 వేల కోట్ల రూపాయలు వసూలు చేసి కంపెనీలను ప్రారంభించారని, ఆ డబ్బులతో స్థలాలు, రిసార్ట్ నిర్మించారని తెలిపారు.2015లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం చేతులు ఎత్తివేసిందని విమర్శించారు. బాధితులు ఆందోళన చేయడంతో మేనేజిమెంట్‌ను అరెస్టు చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నదని, తమ కష్టార్జితం నష్టపోయామని, మోసపోయామని కొంత మంది డిపాజిట్ దారులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన నగదు ఐదు వందల కోట్ల రూపాయల వరకు ఉంటాయని, తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తుల విలువ వెయ్యి కోట్లకు పైగా ఉంటాయని వారన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ మూతపడి పది సంవత్సరాలు అవుతున్నా బాధితులకు న్యాయం జరగలేదని, ఇటీవల కాలంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మెమోరాండం ఇవ్వడంతో అగ్రిగోల్డ్ సమస్యపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, అగ్రిగోల్డ్ ఆస్తులన్నింటిని వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఆదిశగా నేటి వరకు ఎలాంటి చర్యలు చెపట్టలేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, మునగంటి వీర బ్రహ్మాచారి, తేనే వెంకయ్య, మోటపోతుల శ్రీరాములు, లక్ష్మి, రమేష్, హేమ, అనసూర్య, పరిమళ, విజయ, క్రిష్ణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 25, ఫిబ్రవరి 2025

# భయం వీడి ఒత్తిడిని జయించాలి

### విద్యార్థులకు మోటివేషన్ తరగతులు



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–** స్థానిక స్ త్ య్ స్ ా ం ు ు కళ్యాణమండపంలో ఎంఇఓ ప్రసాదరావు అధ్యక్షతన అశ్వారావుపేట ప్రవేటు స్కూల్స్ అసోసియేషన్, రిటైర్డు ఏ ఈ కృష్ణార్జునరావు ఆధ్వర్యం లో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రెయినర్స్ ప్రసాద్, నవాబ్ పాషా, ప్రముఖ సైకాలజిస్ట్ ఇంపాక్ట్ శిక్షకురాలు సుప్రియ, విడిఎస్ ప్రసాద్, విజయలక్ష్మిలు మాట్లాడుతూ పరీక్షలంటే భయం వీడి ఒత్తిడిని దూరం చేస్తే విజయం మన వెంటే ఉంటుందని వత్తిడిని తగ్గించు కోవాలంటే సూచించిన నియమాలను పాటించాలని అన్నారు. ప్రతీ విద్యార్థి ఒత్తిడికి గురవుతున్నారని సమయపాలన, సరైన ప్రణాళిక వేసుకుంటే ఒత్తిడికి దూరం కావచ్చునని పాజిటివ్ ఒత్తిడిని స్వీకరించవచ్చునని, నెగిటివ్ వత్తిడిని దూరం చేయాలని ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని అన్నారు. సమయ పాలన పాటించాలని ప్రశ్నకు కేటాయించాల్సిన సమయాన్ని నిర్దేసించుకోవాలని ప్రాణాయామం చేయాలని,సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, సాత్విక ఆహారాన్ని భుజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ వేత్త ప్రభాకరాచార్యులు, చలపతి రావు, ప్రవీణ్, కృష్ణార్జు నరావు, సుశీల తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహాశీల్దార్, ఎస్సై




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని సోమవారం తహాశీల్దార్ బి సంధ్యారాణి, ఎస్సై శివరామకృష్ణ, పరిశీలించారు. ముందుగా పోలింగ్ బూత్ లో విద్యుత్ లైట్లు, ఫ్యాన్ సదుపాయాన్ని పరిశీలించారు. అలాగే ఓటర్లకు మంచినీటి సౌకర్యం తలెత్తకుండా ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 27వ తేదీన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 83వ పోలింగ్ బూత్ ను సందర్శించడం జరిగిందన్నారు. ఈ పోలింగ్ ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రం వద్ద, టెంట్, మంచినీటి సదుపాయం, హెల్త్ క్యాంపు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పోలింగ్ కేంద్రం పరిసరాలు చుట్టూ 144 సెక్షన్ విధం చేయడం జరుగుతుందని, పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు భారీ బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ అక్బర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

# ప్యాసింజర్ ఆటోలకు పోలీస్ సీరియల్ నెంబర్‌లు ఏర్పాటు : యస్ ఐ సాయికిషోర్ రెడ్డి



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న ప్యాసింజర్ ఆటోలకు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటోలకు టాప్ నెంబర్లు, ఆటో డ్రైవర్ల వ్యక్తిగత సమాచారం సేకరించి పలు జాగ్రత్తలను సూచించడం జరిగింది. ఈ క్రమంలోనే పక్క మండలాలు తిరిగే ప్యాసింజర్ ఆటోలకు ఆయా మండలాల పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు, మహిళలు భద్రత సమాచారం కోసం షీ టీం నెంబర్లు కలిగిన పోస్టర్లను ఆటోలపై అంటించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్యాసింజర్లను అతి భద్రతతో గమ్యానికి చేర్చి మహిళల పట్ల గౌరవంతో ఉండాలని ఆయన ఆటో డ్రైవర్లకు సూచించారు. ఈ దిశలోనే ఆటో డ్రైవర్లు పోలీసులకు సహకరించి అనుమానస్పదంగా ఉన్న ఘటనలపై వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. టాప్ నెంబర్లు తీసుకొని ఆటో డ్రైవర్లు పోలీస్ స్టేషన్ కు తమ ఆటోలను తీసుకువచ్చి వెంటనే టాప్ నెంబర్‌లను నమోదు చేసుకోవాలన్నారు.

# శ్రీ పగిడిద్దరాజు జాతర గోడ ప్రతులు ఆవిష్కరణ



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మార్చి 5, 6, 7 తేదీలలో మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజు జాతర మండల పరిధిలోని యాపలగడ్డ గ్రామం లో నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మన దేవతల దీవెనలను పొందాలని మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చుపటేల్ కోరారు. సోమవారం జాతర ప్రాంగణంలో పగిడిద్ద రాజు జాతర గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడారం సమ్మక్క సారలమ్మ ప్రధాన పూజారి సిద్ధ బోయిన స్వామి తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, ఆదివాసి విద్యార్థి సంఘం నాయకులు కొప్పుల రవి, కోరం నందు, శ్రీ పగిడిద్దరాజు తలపతులు అరెం లక్ష్మీనర్సు, అరెం కాంతారావు, అరెం బసవయ్య, అరెం సమ్మయ్య, అరెం నారాయణ, అరెం రామారావు, అరెం రాజు, రవీందరు, అరెం సందీప్, అరెం రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో మార్చి 23న ఆరోగ్య మహాసభల నిర్వహణ



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** మార్చి 23వ తేదీన ఆరోగ్య మహాసభలను ఘనంగా నిర్వహించాలని ప్రకృతి ఆశ్రమం కమిటీ సభ్యులు పేర్కొన్నారు.సోమవారం ఎస్సిబి నగర్ లోనే, స్వర్ణ భారతి పాఠశాలలో ఆశ్రమం కో- ఆర్డినేటర్ సుగుణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షులు మొక్కల వెంకటయ్య, గౌరవ సలహాదారు సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్‌లు మాట్లాడుతూ ఆశ్రమం ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా యోగ మహాసభలు, మిల్లెట్స్ ఫెస్టివల్, మిల్లెట్స్‌తో వంద రకాల వంటకాలు, ఔషధ మొక్కల ప్రదర్శన, కరోనా పై అవగాహన సదస్సు, డాక్టర్స్ మీట్, యోగ -ప్రకృతి వైద్యం తదితర అంశాల పై సభలను ప్రతి సంవత్సరం విజయవంతంగా జరుపుకుంటూ వస్తున్నామన్నారు.ఈ ఏడాది అదేవిధంగా నిర్వహించ నున్నట్లు వెల్లడించారు.ఆశ్రమం నిర్వాహకులు ప్రముఖ ప్రకృతి కవి, సామాజికవేత్త జయరాజు నేతృత్వంలో జరుగనున్న ఈ సభలలో ఆయా రంగాలలో నిష్ణాతులైన ప్రముఖ వైద్యులు, సామాజికవేత్తలు,మానసిక వైద్యులు,వ్యక్తిత్వ వికాస నిపుణులు, యోగా గురువులు,ప్రకృతి తత్వవేత్తలు పాల్గొని శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం,పర్యావరణ ఆరోగ్యం లపై ప్రసంగించనున్నారని వెల్లడించారు. ఆరోగ్యరక్షణ పై అభిలాష కలిగిన,ఆరోగ్య అభిమానులు, ప్రకృతి ప్రేమికులందరూ ఈ సభలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ఐటిఐ రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాయలింగు, స్వర్ణ భారతి పాఠశాల కరస్పాండెంట్ శైలజ, పిల్లలమర్రి వరప్రసాద్, బిక్కు లాల్, దయాసాగర్, బంగారి శంకర్, కే. రమేష్ బాబు, సబ్బన రాజేష్, యాకస్వామిలు పాల్గొన్నారు.

# శ్రీనివాసరావు భౌతిక కాయానికి నివాళులర్పించిన విఘ్నేష్ నాయక్

### పార్థివ దేహాన్ని సందర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగిలాల్ నాయక్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు (పిఏ)తకేళ్ళపల్లి శ్రీనివాసరావు సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. సమాచారం తెలిసిన వైరా ఎమ్మెల్యే కుమారుడు మాలోతు విగ్నేష్ నాయక్ ఖమ్మంలోని శ్రీనివాసరావు నివాసానికి చేరుకుని భౌతికకాయానికి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విగ్నేష్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.నివాళులర్పించిన వారిలో వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్,వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి,వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ జాన్ పాషా (గన్ను),జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధరవత్ శకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ కార్యాలయం సమీపంలో ప్రభుత్వ భూమి కబ్జా?



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ప్రభుత్వ భూమిని చర్చి సమీపంలో ఖాళీగా ఉన్న స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకుని నిర్మాణం చేపట్టారు. ఈ ప్రాంతంలో స్మశాన వాటికి అతి సమీపంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని కబ్జా కి గురి కావడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ భూములను కాపాడాలని కట్టుదిట్టమైనటువంటి చర్చలు చేపట్టారు. సమీప మండలం మణుగూరులో కొన్ని ఎకరాల భూమిని ఆక్రమించుకున్న అక్కడ తాసిల్దార్ తిరిగి స్వాధీనం చేసుకుని ఫినిషింగ్ ఏర్పాటు చేశారు. కానీ మరి అశ్వాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ఉన్నప్పటికీ షెడ్డు నిర్మాణం ఆంతర్యం ఏమిటి ?ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేపట్టడానికి అధికారులు ఏమైనా అనుమతి ఇచ్చారా!దానికి సంబంధించినటువంటి ఆధారాలు ఉన్నాయా, లేక అధికారుల సహకారంతో నిర్మాణం చేపట్టారు అని వేచి చూడాల్సిందే అంటున్న మండల ప్రజలు.

# పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తుల అరెస్ట్

### ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి..




**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని అల్లి పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై మెరుపు దాడి చేసి ఏడుగురు వ్యక్తులను, అదుపులోకి తీసుకున్నట్లు ఆయన బుధవారం తెలిపారు. ఈ క్రమంలోనే వారి వద్ద నుండి రూ 5,600 లు, మూడు ద్విచక్ర వాహనాలు, ఒక టాటా ఏసీ వ్యాన్ ను స్వాధీనపరచుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దిశలోనే ముగ్గురు వ్యక్తులు సంఘటన స్థలం నుండి పరారయ్యారని, పరార్ అయిన వారి సమాచారం తెలుసుకొని అదుపులో ఉన్న ఏడుగురుతో పాటు వారిపై కూడా కేసు ను నమోదు చేస్తామని తెలిపారు.

# శ్రీ లలిత కామేశ్వర స్వామి దేవాలయంలో జరిగే పూజల్లో పాల్గొనండి -దేవాలయం కమిటీ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 26, 27 తేదీల్లో మహాశివరాత్రి సందర్భంగా బొల్లోరిగూడెం లోని శ్రీ లలిత కామేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరపనున్నామని, దానిలో పాల్గొనవలసిందిగా రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ను దేవాలయం కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ నెల 26 తేదీన ఉదయం రుద్రాభిషేకాలు, రాత్రి శివపార్వతుల కళ్యాణం, 27 తేదీన అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్, సభ్యులు శనగా రామచందర్, సమ్మిడి జనార్దన్ రెడ్డి, ముడిక శ్రీనివాసరావు, అరుణ్ స్వామి, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగంలో కేంద్రం గుత్తాధిపత్యం తగదు

### జేబీపీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) –** విద్యా రంగంలో కేంద్ర ప్రభుత్వ గుత్తాధిపత్యం మానుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు అన్నారు. సోమవారం జేబీపీ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్రం చేపట్టిన యుజీసీ కొత్త నిభందనలు "బిల్లు చెల్లించాలి కానీ, భోజనం ఆర్డర్ చేయకూడదు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఒకవైపు యూనివర్సిటీలకు రాష్ట్రాలే నిధులు సమకూర్చుకోవాలని చెబుతూ..మరోవైపు ఉపకులపతుల నియామకం నుంచి, ప్రవేశాల వరకు కీలకమైన నిర్ణయాల్లో రాష్ట్రాల పాత్రను తొలగిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ విధానం కార్పొరేట్,ప్రైవేట్ సంస్థల్ని ప్రోత్సహించేలా ఉందని విమర్శించారు. డిగ్రీ కోర్సులకు ప్రవేశ పరీక్ష తప్పనిసరి చేయడంతో వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంస్థలు వ్యవస్థల్ని నిర్మించుకుంటాయని వాటిని ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపాలన్న పద్ధతి మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వినయ్, పూనెమ్ మురళి,బాబీ,బన్ను,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ స్టేషన్ ను సందర్శించిన తహశీల్దార్, ఎస్సై




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** ఈ నెల 27న జరగనున్న ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్ ను మండల తహశీల్దార్ స్వాతి బిందు, ఎస్సై బాదావత్ రవిలు సందర్శించారు. గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను తహశీల్దార్, ఎస్సై పరిశీలించారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ వీరభద్రం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు - డీఎస్పీ అబ్దుల్ రెహమాన్




**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) –** ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల జరిగే పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహిమాన్ తెలిపారు. సోమవారం చంద్రగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 83వ పోలింగ్ బూత్ కేంద్రాన్ని స్థానిక ఎస్సై శివరామకృష్ణతో కలిసి డిఎస్పి అబ్దుల్ రహమాన్ పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా అల్లర్లకు పాల్పడిన ఘర్షణ వాతావరణ సృష్టించిన అలాంటి వారిపై ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ ఫైలింగ్ విజయవంతం



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** ఈ ఫైలింగ్ 3.0 పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సోమవారం నిర్వహించిన ట్రైనింగ్ ప్రోగ్రాంలో రాష్ట్ర ట్రైనీస్ ముప్పు రవీంద్రారెడ్డి, సాముల రోహిత్ రెడ్డి శిక్షణలో భాగంగా మాట్లాడుతూ ఈ –ఫైలింగ్ ద్వారా కేసులు దాఖలు చేయడానికి డిజిటల్ రూపంలో మార్చే ప్రక్రియను ఆన్లైన్లోనే దావాలు, పిటిషన్లు, డాక్యుమెంట్లు, కోర్టు ఫీజులు, సివిల్ అప్పీలు, ఇతర సివిల్, క్రిమినల్ కేసులు సబ్మిట్ చేయవచ్చని ఇది ఒక ఆధునిక వర్షన్ అని, ఇది మరింత వేగవంతంగా,సురక్షితంగా, సులభంగా, నడిచే ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్,సెషన్స్ జడ్జి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి న్యామూర్తులు బత్తుల రామారావు,ఏ. సుచరిత, కె. సాయి శ్రీ, లు పాల్గొన్నారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు సాధిక్ పాషా, ఎస్. ప్రవీణ్ కుమార్ దూదిపాల రవికుమార్, , సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఐక్యతగా ఉందాం...రిజర్వేషన్ల పెంపు కోసం పోరాడుదాం

### ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలి

### అశాస్త్రీయంగా వర్గీకరణ జరిపితే సహించేది లేదు

### జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి



**కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రంలో ఉన్న దళితులందరూ ఐక్యతగా ఉండి రిజర్వేషన్ల పెంపు కోసం కృషి చేయాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు.సోమవారం కొత్తగూడెంలో నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు. ఆశాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరిపితే సహించేది లేదని హెచ్చరించారు. ఎస్సీలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్ర జరుగుతుందని, దళిత సమాజం ఈ కుట్రను గుర్తించాలని కోరారు. కుల వివక్ష నుండి దళితులకు స్వాతంత్రం కల్పించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రగానే తాము భావిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని పార్టీలు, సంఘాలు మాల, మాదిగల మధ్య విభేదాలు సృష్టించి రిజర్వేషన్లను ఎత్తి వేయించేలా చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. మాల,మాదిగలు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని సూచించారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై అత్యుత్సాహం మానుకొని పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల తరహా ఎస్సీల రిజర్వేషన్ ను 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ శాతాన్ని పెంచుకోవడానికి ఎస్సీలలోనే అన్ని కులాలు ఐక్యంగా ఉండి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, నాయకులు జెట్టి మోహన్, జెంజర్ల కృష్ణమూర్తి ( జె కె ), దాసరి అశోక్,కేడం రాము, సృజన్, పురుషోత్తం,రాధారావు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలను పరిష్కరించాలి

### ఐఎన్.టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసి గని మేనేజర్ రాజేశ్వరరావు ను కోరారు. సోమవారం జె.వి.ఆర్ ఓసి లో ఈపి ఆపరేటర్లు సర్వేడ్ ఆఫ్ దగ్గర్లో ఉన్న డంపర్లు నడపడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని మేనేజర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాతూ నూతనంగా హెచ్.ఈ.ఎం.ఎం మిషనరీ కొనుగోలు చేయాలని కోరారు. ఐ.ఈ.డి నాన్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని, సూపర్వైజర్ స్టాఫ్ పలు సమస్యల పరిష్కరించాలని , మహిళ ఉద్యోగులకు రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని, సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలని , క్రషర్స్ క్యాబిన్స్ మరమ్మతులు చేపించాలని , యాక్టింగ్ చేసే ఉద్యోగులకు యాక్టింగ్ మాస్టర్ వచ్చే విధంగా చూడాలని, ఉద్యోగులకు వాటర్ బాటిల్స్ ఇప్పించాలని తదితర సమస్యలపై దానిమీదలతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మేనేజర్ పై అధికారుల దృష్టి తీసుకెళ్లి త్వరగా పూర్తయ్యే విధంగా చూసుకుని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు (జిఎం చర్చల ప్రతినిధి) గౌస్ (బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ), తీగల క్రాంతి కుమార్ (బ్రాంచ్ సెక్రటరీ), సీతారామరాజు(బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ)రామారావు (ఫిట్ సెక్రెటరీ, జెవిఆర్ ఓసి), బాలాజీ (ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి), నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ, జెవిఆర్ సి.హెచ్.పి), జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్, ఐ వి రెడ్డి , నాయకులు రాజశేఖర్, సందీప్ , హరికుమార్,చాంద్, రఫీ, రామచందర్, యాకూబ్, మోహన్, మురళి, నాగేందర్ , శ్రీధర్, బాలకృష్ణ,రాము, ఉపేందర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రైతు రుణాల జప్తుల పేరిట రైతుల పై ఒత్తిడి చేస్తే సహించేది లేదు




### రైతులను మానసికంగా వేధిస్తున్న డిసిసిబి బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి

### రుణాల జప్తుల పేరిట రైతుల ఇండ్ల పై దాడులు ఆపాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్

**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** రైతు రుణాలు జప్తుల పేరిట రైతుల ఇండ్ల లో దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. గత సంవత్సరంలో డిసిసిబి బ్యాంక్ అధికారులు రైతుల ఇళ్లల్లోకి చొరబడి ఇండ్లల్లో ఉన్న సామాన్లు, టీవీలు, బెడ్లు, పరుపులు, వివిధ సామాగ్రిని అక్రమంగా తీసుకొచ్చిన డిసిసిబి బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల డిసిజిబి బ్యాంకు మేనేజర్ రైతులను మానసికంగా ఒత్తిడి చేస్తే ప్రతిఘటన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతు రుణాల జప్తుల పేరుతో మైకు ప్రచారం చేస్తూ రైతులను మానసికంగా ఒత్తిడి చేస్తూ రైతులను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న డిసిసిబి బ్యాంక్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిసిసిబి బ్యాంక్ అధికారులు రైతులను వేధింపులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని రైతులను పెద్ద ఎత్తున సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటం నిర్వహిస్తామన్నారు. ఇప్పటివరకు వ్యక్తులు చేసిన రైతుల సామాన్లను సామాగ్రిని తిరిగి రైతులకు అప్పజెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తామని మొండిచేయిందని కొంతమంది రైతులు బోనస్ రాక ఇబ్బందులు పడుతున్నారని బోనస్ రాణి రైతుల అకౌంట్లో వెంటనే బోనస్ జమ చేయాలన్నారు. అర్హత ఉన్న రైతులకు అధికారుల నిర్లక్ష్యం వల్ల అర్హత కలిగిన రైతులు నష్టపోయారని ప్రభుత్వం వెంటనే రూ 2లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలని, రెండు లక్షల లోపు మాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ సంవత్సరం పాటు పెండింగ్ లో పెడుతూ వస్తుందని రెండు లక్షల అప్పు వడ్డీని ప్రభుత్వమే భరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్, వర్షా శ్రీరాములు,గోపగాని లక్ష్మీ నరసయ్య, గొగ్గల ఆదినారాయణ, సోయం కృష్ణ, భూక్య శ్రీదేవి, గద్దం వెంకటేశ్వర్లు, శనగాని వినోదు, కొర్సా వెంకటేశ్వర్లు, పెంకె భద్రం, మోటా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ పెట్రోల్,డీజిల్ విక్రయిస్తున్న మహాలక్ష్మి పెట్రోల్ బంక్




### యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

### ఆళ్లపల్లి తాహసిల్దార్ కార్యాలయం ముందు న్యూడెమొక్రసీ ధర్నా

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో గల మహాలక్ష్మి పెట్రోల్ బంక్ లో కల్తీ విక్రయాలు నిర్వహిస్తున్న బంక్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం ఆళ్లపల్లి తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్ఐ బుల్లిబాబు కి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా సిపిఐ (ఎం–ఎల్)న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పూణెం రంగన్న,జిల్లా నాయకులు కొక్కు సారంగపాణి,బట్టు ప్రసాద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 21న తునికిబండల గ్రామానికి చెందిన రైతు గొగ్గెల రామయ్య ట్రాక్టర్లో డీజిల్ కొట్టించుకున్న కొద్దిసేపటికే ఇంజను చెడిపోయి బండి ఆగిపోయిందని అన్నారు.గతంలో కూడా ఇలాంటిఘటనలు జరిగినయాజమాన్యం పట్టించుకోకుండాయదేచ్ఛగా కల్తీవిక్రయాలు కొనసాగిస్తున్నారని విమర్శించారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా బంకును నడుపుతూ కల్తీ విక్రయాలు నిర్వహిస్తున్న మహాలక్ష్మి పెట్రోల్ బంకును సీజ్ చేసి యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని, బాధితుడు గొగ్గెల రామయ్య కు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు బత్తిని సత్యం,అటికం శేఖర్ మండల నాయకులు తోట వీరభద్రం, సుభద్ర, కుంజ ఎర్రయ్య, యనగంటి లాజర్, బొమ్మెర వీరన్న, బాధిత రైతు గొగ్గెల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# కులగణనలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం




### తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** 2024వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించినటువంటి కులగణనలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఈ సర్వేను తిరిగి మళ్లీ రీ సర్వే చేయాలని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలలో అత్యధిక జనాభా కలిగిన కులం మున్నూరు కాపులదని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 వ సంవత్సరంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా సంఖ్య 28 లక్షలు అని తేల్చగా ఇప్పుడు 2024 వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో 13 లక్షల మంది మాత్రమే మున్నూరు కాపులు ఉన్నట్లుగా ఎలా చెప్తున్నారన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో మున్నూరు కాపు జనాభా పెరగకపోగా 15 లక్షల మంది మున్నూరు కాపులు ఏమైపోయారో ఆ యొక్క లెక్కలు చెప్పాలని కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేశారు.ఇప్పుడు కులగణన చేసినటువంటి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి కావాలనే తెలంగాణ రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గమైనటువంటి మున్నూరు కాపుల జనాభాను తగ్గించి చూపించారని, ఈ యొక్క అధికారుల నిర్లక్ష్యం వలన తెలంగాణ రాష్ట్రంలో 2014 వ సంవత్సరంలో బీసీ జనాభా 51 శాతం ఉండగా ప్రస్తుతం 46 శాతం మాత్రమే ఉన్నట్లుగా తగ్గించి చూపించారని ఇదంతా చూస్తుంటే కావాలనే బీసీల పట్ల నిర్లక్ష్యంగా, బోగస్ సర్వే చేసినట్లు తెలుస్తుందని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇప్పుడు నిర్వహించినటువంటి కులగణన సర్వేను రద్దుచేసి తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పారదర్శకంగా కులగణన సర్వేను చేయాలని, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో చెప్పినట్లుగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఈ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేస్తూ ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు చింతా నాగరాజు, సాదం రామకృష్ణ, తోట మల్లేశ్వర రావు, మద్దుల వీర మోహన్ రావు, బాలినేని నాగేశ్వరరావు, వీసంశెట్టి విశ్వేశ్వర రావు, గంధం నరసింహారావు, బాలినేని సత్తిబాబు, సమ్మెట వెంకట అప్పారావు, మేడిశెట్టి సాంబశివరావు, అడపా శ్రీనివాసరావు, కొత్తచెరువు హర్షవర్ధన్, బాదర్ల జోషి, రాంశెట్టి లక్ష్మణ్, గంధం సతీష్, పాటి భద్రం, జ్యోతుల రమేష్ , సుంకర రంగారావు, భోగి లక్ష్మయ్య, బాలినేని వీరయ్య, బాలినేని సత్యం, జమ్ముల శివ, సత్యాల పెద్దయ్య, ధర్మపురి ప్రసాద్, అన్నం ప్రభాకర్, దేశెట్టి కృష్ణ, బండారి సుధాకర్, పూజాల ప్రసాద్, తోట లోహిత్ సాయి, మద్దిరాల అశోక్, వేమా రాంబాబు, లక్ష్మీనారాయణ, బాలినేని లచ్చు, పుప్పాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేరీ మాత వార్షికోత్సవ ఉత్సవాలు




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని సులానగర్ గ్రామంలో అద్భుతాల మేరీ మాత మందిర మూడవ వార్షికోత్సవం వేడుకలను ఆర్సీఎం చర్చి ఫాదర్ మార్నేని ఆర్లయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు ఖమ్మం పిఠాధిపతులు బిషప్ శ్రీశ్రీశ్రీ సాగిలి ప్రకాష్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆర్సిఎఫ్ చర్చిలో చిన్నారులు కోలాటం, నృత్యాలతో అందరిని ఆకట్టుకున్నాయి.అనంతరం బిషప్ ఖమ్మం పీఠాధిపతులు సాగిలి ప్రకాష్ను శాలువతో ఘనంగా ఆర్సిఎం సంఘం చర్చి సభ్యులు శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఫాదర్లు తుంపాటి అగస్టీన్, జయరాజు, జయనందు, అమృత్, తుడుం యాకోబు, విజయ్, కన్య స్త్రీలు, సంఘ పెద్దలు, ఉపదేశులు, యువతి, యువకులు, కోయగూడెం, మాలపల్లి, సులానగర్ క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దమ్మపేట బిస్మిల్లా చికెన్ షాపులో నేడు చికెన్ మేళ...

### షేక్ మహమ్మద్ అబ్దుల్ గౌస్..




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని బిస్మిల్లా చికెన్ షాప్ వద్ద మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుండి ఎన్నాఫ్ చికెన్ కంపెనీ ఆధ్వర్యంలో చికెన్ మేళ నిర్వహించబడుతుందని బిస్మిల్లా చికెన్ షాప్ యాజమాని షేక్ మొహమ్మద్ అబ్దుల్ గౌస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చికెన్ ప్రియులకు బిస్మిల్లా చికెన్ షాప్ వద్ద చికెన్ మేళ లో రుచికరమైన చికెన్ ఫ్రై ను ఏర్పాటు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో చికెన్ ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని చికెన్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని గౌస్ కోరారు.

# ఏవో సాయి సంతన్ కుమార్ ఏసీబీ దాడికి బలి కావడం బాధాకరం

### మండల పెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ యజమాన్యం



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి ఈనెల 20వ తారీఖున ఏసీబీ దాడిలో బలి కావడం చాలా దారుణమని మండల ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ యజమాన్యం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో రైతులకు మేలు రకాల వంగడాలను, నాణ్యతమైన బ్రాండెడ్ కంపెనీల పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ మందులను సకాలంలో సకాలంలో అందించడంలో రైతులకు ఆయన సేవలు మరువ లేనివని ఎప్పటికప్పుడు షాపులను ఉన్నతాధికారులతో కలిసి తనిఖీ చేయడం ఆయనకి ఎవరు సాటిలేరని వారన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండి, యజమాన్యానికి సూచనలు ఇస్తూ, నిషేధిత గ్లైసిల్, తోపాటు నాసిరకం మందులను సరఫరా చేసే యజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో ఆయన ఏనాడు రాజీ పడలేదని వారన్నారు.సీజన్లో ఆకస్మికంగా షాపులను తనిఖీ చేసి దినచర్య పట్టికను తోపాటు, స్టాక్ కు సంబంధించిన వివరాలను, అధిక ధరలకు విక్రయించకుండా ప్రతి రైతుకి బిల్లులు అందించడంలో సన్న చిన్న కారు రైతులకు బాధ్యతాయుతంగా వ్యవహరించేవాడని. అంతేకాకుండా రైతులకు, యజమాన్యానికి నిరంతరం ఉపయోగకరంగా ఉండే ఏవో సాయి సంతన్ కుమార్ ఏసీబీ దాడిలో గురి కావడం చాలా బాధాకరమని వారన్నారు. ఈ కార్యక్రమంలో సోమ వెంకటరెడ్డి, బిక్షమయ్య, చలమల్ల శివకుమార్, సుధాకర్ రెడ్డి, రంగారావు, లక్ష్మీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాటి నాగేశ్వరావు చిత్రపటానికి అరెం రామయ్య నివాళి



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండలం లోని రామచంద్ర పురం గ్రామానికి చెందిన రిటైర్డ్ రెవిన్యూ ఉద్యోగి తాటి నాగేశ్వరావు ఇటీవల మరణించారు. సోమవారం నిర్వహించిన దశదిన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అరెం రామయ్య హాజరై నాగేశ్వరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోడెం సీతకుమారి,వెంగన్నపాలెం మాజీ సర్పంచ్ గలిగే సావిత్రి, పాత్రికేయులు మోదుగు ప్రభాకర్, ఆదాం, సిద్ధిఖ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

### ట్రాక్టర్ యజమాని శేషగిరిరావు పై కేసు నమోదు

**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) –** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను చంద్రుగొండ పోలీసులు పట్టుకొని ట్రాక్టర్ తో పాటు ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు చంద్రుగొండ ఏఎస్ఐ పాపారావు తెలిపారు. ఏఎస్ఐ పాపారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో అయ్యన్నపాలెం మూలమలుపు వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా సీతాయిగూడెం లోని ఎదుళ్లవాగు నుండి చంద్రుగొండకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని ట్రాక్టర్ ఓనర్ దొడ్డపునేని శేషగిరిరావు పై కేసు నమోదు చేయడం జరిగింది. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక మట్టి తోలకాలు ఎవరి నిర్వహించిన అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఎస్ఐ హెచ్చరించారు.

## గుమ్మడి నరసయ్య పై కాంగ్రెస్ నాయకుల అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

**నాయిని రాజు, షేక్ యాకూబ్ షావలి**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఐదు సార్లు ఇల్లెందుకు ఎమ్మెల్యేగా ఉండి మచ్చు లేని ఆదర్శ నాయకుడైన గుమ్మడి నరసయ్య పై కాంగ్రెస్ నాయకుల అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అని పేర్కొన్నారు.సోమవారం స్థానిక చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలోనాయిని రాజు, షేక్ యాకుబ్ షావలి మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి, తన జీవితాన్నంత ధారపోసిన మచ్చలేని ఆదర్శ నాయకుడు గుమ్మడి నరసయ్య పై కాంగ్రెస్ చోట మోట నాయకులు అర్థంపర్థం లేని అర్థరహిత విమర్శలు చేయడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు.ఇల్లందు నియోజకవర్గంలో గుమ్మడి నరసయ్య ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో అన్ని గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పించారని, అన్ని గ్రామాలలో స్కూల్స్ నిర్మాణం చేశారని, చెరువులు కుంటలు పోయించారని, గ్రామాలకు విద్యుదీకరణ చేయించారని వివరించారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. వేలాది ఎకరాల పోడు భూములు గుమ్మడి నరసయ్య అండతోనే సాధించుకున్నారని అన్నారు.ఇల్లందులో బొగ్గు బావులు మూతపడడానికి కార్మికులు తగ్గిపోవడానికి పీవీ నరసింహారావు తీసుకొచ్చిన నూతనఆర్థిక పారిశ్రామిక విధానాలె కారణమని వారన్నారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీ దాకా తీసుకుపోయినది గుమ్మడి నరసయ్య నే అనే విషయాన్ని కాంగ్రెస్ చోటామోటా నాయకులు గుర్తించుకోవాలని అన్నారు. బస్టాండ్ అభివృద్ధికి కృషి చేసింది ఉమ్మడి నరసయ్య కారణం అన్నారు. ఇల్లందులో గవర్నమెంట్ హాస్పిటల్ , ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు సబ్ స్టేషన్, గుమ్మడి నరసయ్య హయాంలోనే వచ్చాయనే సంగతి తెలుసుకోవాలన్నారు తెలుసుకోవాలి అని అన్నారు.1994,99 మధ్యలో అప్పటి స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ను చంద్రబాబు ను గుమ్మడి నరసయ్య మాజీ ఎమ్మెల్యే గానే ఉండి కలిశారని 2009,14 మధ్య కాలంలో వైఎస్ఆర్ ను , కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి ని మాజీ ఎమ్మెల్యే గానే ఉండి కలిశారని గుర్తు చేశారు.గత సంవత్సరం కాలంగా ఇల్లందు నియోజకవర్గానికి రోళ్లపాడు సీతారామ ప్రాజెక్టు ద్వారా మంచినీళ్లు అందించాలని కోరుతూ ముఖ్యమంత్రిని కలవడానికి అనేక దఫాలుగా ప్రయత్నం చేస్తున్నప్పటికీ అపాయింట్మెంట్ ఇవ్వకుండా చేస్తున్నారని, కనీసం ఎప్పుడు కలుస్తారో కూడా చెప్పడం లేదని ఇల్లందు నియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్టు నీరు తప్ప వేరే ప్రత్యామ్నాయం లేనందున ఇంతగా ప్రయత్నం చేస్తున్నప్పటికిని ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని చెప్పుకునే, ఎమ్మెల్యే కోరం కనకయ్య కనీస ప్రయత్నం చేయడంకూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసి మూడు జిల్లాల్లో కలుపుతుంటే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పట్టించుకోలేదని, గతంలో డిలిమిటేషన్ పేరుతో ఎక్కడో దూరంగా ఉన్న కామేపల్లి మండలాన్ని ఇల్లందులో కలిపి పక్కనే ఉన్న కారేపల్లి మండలాన్ని వైరాలో కలిపారని గుండాల మండలాన్ని పినపాకలో కలిపారని కుట్రలు కుతంత్రాలతో గుమ్మడి నరసయ్య ను ఓడించుటకు ప్రయత్నాలు చేశారని వారు గుర్తు చేశారు. వాస్తవాలను గమనించకుండా కాంగ్రెస్ నాయకులు మచ్చలేని నాయకుడి పై ఆరోపణలు చేయడం గర్హనీయమన్నారు. గిరిజన ప్రజలు ఎక్కడైనా అభివృద్ధి పరిశీలన చేస్తే అది ఇల్లందు నియోజకవర్గమే కనిపిస్తుందని ఇందుకు సాక్ష్యంగా అనేక గిరిజన సంఘాల రివ్యూ తెలియజేస్తుందని వారు గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలో గిరిజనులు ఆర్థికంగా సాంస్కృతికంగా విద్యాపరంగా ఇతర కులాలతో పోటీ పడగలిగేంత ఎదిగారంటే అది గుమ్మడి నరసయ్య పోరాట ఫలితామేఅనే విషయాన్ని గుర్తు చేశారు.ఇల్లందు నియోజకవర్గంలో నుండి బయటకు వెళితే పక్కనే పాకాల కొత్తగూడెం భద్రాచలం ప్రాంతాలను మనం పరిశీలించినప్పుడు గిరిజన ప్రజలు బాగా వెనుకబడి ఉన్నారని విషయం అర్థమవుతుందని,ఆదిలాబాద్ ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల్లో గిరిజన ప్రాంతాల అభివృద్ధి ఏ విధంగా ఉందో గమనించాలని వారు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, ఎదలపల్లి సావిత్రి, పార్టీ డివిజన్ నాయకులు అజ్మీర బిచ్చ, పట్టణ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బొల్లోరు గూడెం శివాలయం మహాశివరాత్రి పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పట్టణ పరిధి లోని బొల్లోరిగూడెంలో వేంచేసిన శ్రీ లలిత కామేశ్వర స్వామి వారి శివాలయం లో ఈనెల 26వ తేదీ మహా శివరాత్రి పర్వదినం, 27న మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంనకు హాజరు కావాల్సిందిగా కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్ ఆహ్వాన పత్రిక ను ఇచ్చి ఆహ్వానించారు. అదేవిధంగా ఖమ్మం ఉమ్మడి జిల్లా డీ.సీ.యమ్.యస్ చైర్మన్, మార్కఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ను, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ని కలిసి ఆహ్వాన పత్రిక ను ఇచ్చి ఆహ్వానించారు. ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్ కమిటి సభ్యులు శనగ రామచందర్ రావు,సమ్మిడి జనార్దన్ రెడ్డి,ముడిక శ్రీనివాసరావు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు ఉపాధ్యాయుడికి సన్మానం





**ఉద్దీపకంలోని కృత్యాలను విద్యార్థులకు నేర్పిస్తున్న ఎస్.జి.టి ఉపాధ్యాయుడు**

చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)- గిరిజన సంక్షేమ శాఖలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు పునాది నుండి అక్షరమాలలు, బొమ్మల ద్వారా తయారుచేసిన ఉద్దీపకం వర్క్ బుక్స్ లోని కృత్యాలను సులభంగా అర్థం చేసుకొని ఆచరణలో పెట్టి విద్యాభివృద్ధి చేసుకోవడానికి రూపొందించిన ఉద్దీపకంలోని కృత్యాలను గిరిజన సంక్షేమ శాఖ చంద్రుగొండ మండలం అన్నారం తండా జిపిఎస్ పాఠశాలలో విద్య నేర్పిస్తున్న ఎస్ జి టి ఉపాధ్యాయుడు చంద్రుని ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దమ్మపేట సహాయ గిరిజన సంక్షేమ అధికారి చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో విద్యాబోధన చేసి విద్యార్థులు ప్రతి అంశంలో చదువు పరంగా నైపుణ్యాలు పెంచడంతో విద్యార్థులు అడిగిన ప్రతి ప్రశ్నకు భయపడకుండా సమాధానం చెప్పడంతో సంబంధిత ఉపాధ్యాయుడుని ప్రత్యేకంగా అభినందించి సన్మాన సత్కారాలు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు అతనిని అభినందించి,సత్కరించడం జరిగిందన్నారు. అన్నారం తండా జిపిఎస్ పాఠశాలలో పిఓ తరపున అతనికి గ్రామస్తుల సమక్షంలో ప్రత్యేకంగా ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్న సందర్భంలోలాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ గ్రీటింగ్ లెటర్ చంద్రు ఎస్జిటి ఉపాధ్యాయుడుకు పిఓ తరపున అందించారు. అనంతరం ఉపాధ్యాయుడు చంద్రు మాట్లాడుతూ పాఠశాలకి ఉపాధ్యాయుడుగా వెళ్ళిన సమయంలో ముందుగా పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి చదువు ప్రాముఖ్యతను వారికి తెలియజేశానని, ప్రతి పిల్లవాడికి చదువు పట్ల మక్కువ కలిగేలా అవగాహన కల్పించి ఒక్కొక్కరిని సంబంధించిన పాఠాలు లెక్కలు చెప్పేవాడినని దాంతో విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఏ సబ్జెక్టు చెప్పిన భయపడకుండా దానికి సంబంధించిన సమాధానాలు చెప్పున్నారని, చుట్టుప్రక్కల గ్రామాలనుండి మా పాఠశాలకు 26 మంది విద్యార్థులు వచ్చి చదువుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక ఉపాధ్యాయుడు చంద్రు ఉపాధ్యాయుని స్ఫూర్తిగా తీసుకొని గిరిజన పిల్లల విద్య పట్ల శ్రద్ధచూపి వేరే టీచర్లకు మార్గదర్శకులు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాలవంచ కాంప్లెక్స్ హెచ్ఎం బద్రు, అన్నారం తండా పాఠశాల హెచ్ఎం కబీర్దాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే జరిగే ధర్నాను జయప్రదం చేయండి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న , మిరప , వరి తదితర పంటలకు సమగ్ర సర్వే నిర్వహించి ,ఎకరానికి రూ 50వేలు నష్టపరిహారం చెల్లించాలని మంగళవారం టేకులపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ముందు చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సోమవారం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్ష ,మండల అధ్యక్షులు ఎట్టి నరసింహారావు లు పిలుపునిచ్చారు. అకాల వర్షంతో టేకులపల్లి మండలంలోని బేతంపూడి ,బద్దు తండా ,సామ్య తండా, తుమ్మల చలక ,చుక్కల బోడు, మంగళ తండా,కుంటల ,మద్దిరాల తండా ,మద్దిరాల తదితర గ్రామాలలో మొక్కజొన్న నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర నష్టానికి గురైనట్లు అన్నారు.ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాని ఆదుకొని ,భరోసా కల్పించి, ధైర్యాన్ని ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్.మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ,అఖిలభారత రైతు కూలీ సంఘం మండల నాయకులు బోడ మంగిలాల్, చింత లాలమ్మ, జయరాం ,గుగులోతు లక్ష్మణ్, సూర్యం, నందా,లాలు, బటావత్ పూల్ సింగ్, వీసం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు సేకరణకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి



**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అనుబంధ సంఘాలు**

**జిల్లా ఫారెస్ట్ అధికారికి వినతి పత్రం అందజేత**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్రంలో అటవీ ప్రాంతాల అంతట తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని, ముఖ్యంగా తునికాకు యూనిట్లను వేలంపాటలు నిర్వహించడం, ప్రభుత్వమే సేకరించడం గాని, తునికాకు సీజన్ ప్రారంభించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అనుబంధ సంఘాలు కోరాయి.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఫారెస్ట్ కార్యాలయంలో సూపర్ డెంట్ కళ్యాణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెచ్చల రంగారెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం లు మాట్లాడుతూ 50 ఆకుల కట్టకు రూ 5 లు ధర నిర్ణయించాలని, గత బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని, బీమా సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో మంచినీరు, వైద్య సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో జరిగే పనులకు 25 శాతం అదనంగా రేట్లు పెంచాలని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపాధికి బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2025 వేసవికాలంలో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఏ పని దొరకని సమయంలో తునికాకు సేకరణ పనులను చేపట్టడం ద్వారా ఆదివాసులకు, ఇతర పేదలకు ఉపాధిని కల్పించటానికి మంచి అవకాశం ఉన్నదని, తునికాకు ఏజెన్సీ ప్రాంతంలో సహజమైన అటవీ ఆదాయ వనరని, దీని కోసం ప్రభుత్వానికి ప్రత్యేకంగా పెట్టుబడి కూడా అవసరం ఉండదన్నారు. తునికాకు యూనిట్లను వేలం పాటలు నిర్వహించి గాని, ప్రభుత్వం నిర్వహించడం ద్వారా గాని, మోడం నరికించే పనులు చేపడితే ఉత్పత్తి విస్తృతంగా వస్తుందని, ఆకు వేపుగా పెరుగుతుందని వారన్నారు. ఈ విధంగా ఉత్పత్తి అయిన ఆకును సకాలంలో సేకరించుటకు ప్రభుత్వం పూనుకుంటే ప్రజలకు చేతినిండా పని లభిస్తుందని, ఆదాయం వస్తుందన్నారు.ఏజెన్సీ ప్రాంత వనరులను వినియోగించుకొని ఈ ప్రాంతంలోనే ప్రభుత్వమే స్వయంగా బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దాని అనుబంధంగా నిలువ గోదాములు ఏర్పాటు చేసి, లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జాటోత్ కృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్ ,సహాయ కార్యదర్శి భానోత్ దర్మ, జిల్లా నాయకులు నకిరికంటి నాగేశ్వరరావు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు కేజీల ఎండు గంజాయిని పట్టుకున్న పోలీసులు


ఉపేందర్ లను డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ విబి కమలాసన్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ తిరుపతి అభినందించారు.

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ నుండి హైదరాబాదుకు భద్రాచలం పాల్వంచ మీదుగా ఎండు గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీం సీఐ సుంకరి రమేష్, సిబ్బంది పాల్వంచలోని నవభారత్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా హోండా డ్రీమ్ యుగ బైక్ ఏపి 20ఏపి 4968 మీద ఐదు కేజీల ఎండు గంజాయిని మద్రి సాయి తేజ, కట్ల వివేక్ రెడ్డి తరలిస్తూ పట్టుబడ్డారు. ఈ గంజాయి ఏఓబి నుండి హైదరాబాద్కు తరలిస్తున్నారు అనే సమాచారాలు పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన గంజాయి విలువ రూ 2 లక్షలు ఉంటుందని సీఐ సుంకర రమేష్ తెలిపారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ సుంకర రమేష్, హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకటేష్, విజయ్, హనుమంతరావు,

## నేటి నుండి శ్రీ అన్నపూర్ణాసమేత కాశీ విశ్వేశ్వరస్వామివారి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవములు



**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయబడిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని త్రయాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవం, ఆలయ వక్షోత్సవం ఈనెల 25 నుండి 27 వరకు వైభవంగా నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు. ఈనెల 26 సోమవారం ఉదయం అభిషేకం, తదనంతరం అష్టోత్తర పూజ, మహాన్యాస పారాయణం, సాయంత్రం 4 గం.ఎలకు మూలమంత్ర హోమములు, విశ్వేశ్వరునికి ప్రీతిగా రుద్రహోమం, మృత్యుంజయ హోమం, 7 గం?లకు శ్రీ స్వామివారి, అమ్మవారి ఉత్సవమూర్తులను వాహనములపై కళ్యాణ మండపమునకు తీసుకువచ్చుట, రాత్రి 11.30 ని?లకు శ్రీ స్వామివారి కళ్యాణం, రాత్రి 12.00 గం?లకు లింగోధ్భవకాలంలో అభిషేకం నిర్వహించబడునని తెలిపారు. శ్రీ స్వామివారి కళ్యాణము, లింగోధ్భవకాలంలో అభిషేకములో పాల్గొనువారు ముందుగానే తగిన రుసుము చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. ఉత్సవాల్లో మంగళవారం ఉదయం 10.00 గంటలకు పసుపుకొట్టుట, శ్రీ స్వామివారిని, అమ్మవార్లను పెండ్లికుమారుని, పెండ్లి కుమార్తెను చేయుట అనంతరం కళ్యాణ తలంబ్రాలు కలుపుట జరుగునని తెలిపారు. కావున మహిళ భక్తులు తమ ఇంటి నుండి తలంబ్రాలకు కావాల్సిన బియ్యం, ఇతర వస్తువులతో అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్సుకు ఉచితంగా యూనిఫామ్ ఇవ్వాలి



### అక్రమ వసూళ్లను నిలిపివేయాలి
### ఏఐటీయూసీ నాయకులు డిమాండ్

**కొత్తగూడెంసింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు టెండర్ లో పేర్కొన్నట్లుగా టర్మ్స్ అండ్ కండిషన్స్ ఆధారంగా ఫ్రీగా యూనిఫాం, షూస్ ఇతర పరికరాలు ఇవ్వాలని, వృత్తి పన్నును రద్దు చేయాలని, యూనిఫామ్ పేరుతో అక్రమ డబ్బు వసూళ్ల దందాను నిలిపివేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్బూ క్రిష్టఫర్ లు డిమాండ్ చేశారు. సోమవారం కార్పొరేట్ లో ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నందు ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం సెక్యూరిటీ జీఎం సిహెచ్ లక్ష్మీనారాయణ కి పర్సనల్ జీఎం,జీఎం.యం.పి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ లకు వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో సంస్థ రక్షణ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న నిరుద్యోగ యువకులు,సింగరేణి ప్రభావిత ప్రాంత, నిర్వాసితులు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నారని వీరికి విధినిర్వాణకు అవసరమైన యూనిఫామ్స్, బూట్లు, వాన, చలికోట్లు ఇతరములు ఫ్రీగా సరఫరా చేయవలసి ఉండగా సింగరేణి అధికారులు నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా వేలాది రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నారని,పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా కొత్తగా ప్రారంభమయ్యే ప్రతి టెండర్ లో, టెండర్ పొందుతున్న కాంట్రాక్టర్లకు యూనిఫామ్ పేరుతో డబ్బులు వసూళ్లను నిలిపియుటకు ఆదేశాల జారీచేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ గార్డ్స్ అందరికీ ఇన్సూరెన్స్ చేపించాలని, దూర ప్రాంతాల డ్యూటీలు చేసే వారికి కన్వేయన్స్ సౌకర్యం కల్పించాలని, వీరికి విధిస్తున్న వృత్తి పన్నును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు జాకీర్ హుస్సేన్, కమలాకర్, శ్రీను, సురేష్, అనిల్, మోహన్, రాధాకిరన్, రవి, లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.

# రాజతండాలో పట్టపగలు ఇంట్లో చోరీ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని చింతల్లంక పంచాయతీ రాజుతండాలో సోమవారం ఓ ఇంట్లో పట్టపగలు చోరీ జరిగింది. బాధితులు తెలిపిన ప్రకారం మెంతెన శేషగిరి అనేవ్యక్తి ఆర్ఎంపి వైద్యుడు సొంత పనుల నిమిత్తం భార్య, భర్తలు ఇద్దరు వేరే ఊరెళ్ళారు. ఇంటికి తాళం వేసిన ఇంటిలో తాళం పగలగొట్టకుండానే చోరీకి పాల్పడ్డారు. ఇంటి వెనుకాల నుంచి మెస్ డోర్ పగలగొట్టి, తలుపు గడియ తీసి ఇంట్లోకి ప్రవేశించారు. బీరువాలో ఉన్న రెండు తులాల బంగారం, రూ.70 వేల నగదు అపహరించారని బాధితులు తెలిపారు. విషయన్నీ తెలుసుకున్న ఇంటి యజమాని శేషగిరి భార్య శ్వేత వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి దొంగతనంపై విచారణ చేపట్టారు. సంఘటన ప్రదేశానికి క్లూస్ టీమ్ చేరుకొని ఆధారాలను సేకరిస్తున్నారు.

# మాజీ కౌన్సిలర్ మాచర్ల చంద్రమౌళి మృతి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మున్సిపల్ మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల చంద్రమౌళి అనారోగ్యం కారణంగా హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. ఇల్లందు పట్టణ ప్రజలకు సుపరిచితుడైన చంద్రమౌళి మృతి పట్ల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండే చంద్రమౌళి తో తనకు గల అనుబంధాన్ని తెలియజేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ముద్రగడ వంశీ, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, నాలుగో వార్డ్ కౌన్సిలర్ సయ్యద్ అజం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దానియల్, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, నాయకులు రామి శెట్టి జగన్నాథం, భోగనంద కిషోర్, మాజీ మున్సిపల్ ఉపాధ్యక్షులు కావేటి కొమరయ్య, పాన్ షాప్ ఆసిఫ్, మక్బుల్, ఆటో రాంజీ, ఏక్తా హౌస్ ఇన్చార్జి మునాఫ్ తదితరులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా పార్కలగండి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాలను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థులకు అందుతున్న అల్పాహారం మధ్యాహ్న భోజన మెనూ పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి పరేడ్ లో పాల్గొన్నారు.అనంతరం మల్కారం గ్రామంలో తగరం పొట్టియ్య అనారోగ్యంతో మరణించగా వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అంకంపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన జువ్వాల బాబులు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. అదే గ్రామంలో కాకాటి బాబారావు దశదిన కర్మలలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్, ఎస్ఐ..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని సోమవారం తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ ఇరువురు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం వద్ద పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేశామని తెలిపారు. వారి వెంట ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొప్పుల మధుసూదన్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు ఉన్నారు.

# మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం

వైరాసూర్యమేజర్ న్యూస్ః-
వైరా మండలంలోని స్థానాలక్ష్మీపురం లో గల పురాతనమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ఈనెల 26 నుండి జరగబోయే మహాశివరాత్రి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబ్ అవుతోంది ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రి మహోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లతో ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నారు భక్తులు కోరిన సకల కోరికలు తీర్చే శ్రీ రామలింగేశ్వర స్వామి వారి అనుగ్రహం కోసం సమస్త పరిసర ప్రాంతాల ప్రజలు భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి దర్శించు కోవాలని ఆలయ ఉత్సవ కమిటీ సూచించారు ఐదు రోజులు పాటు జరిగే ఈ మహాశివరాత్రి మహోత్స వాలు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కరుణ కటాక్షాలకు పొందగలరని శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు మహాశివరాత్రి జాతర కోసం భారీ బందోబస్తును పోలీసు వారు నిర్వహిస్తున్నారు. స్థానాలక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి



దేవస్థానం ఈనెల 26 నుండి జరుగు మహాశివరాత్రి జాతర పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవ పనులకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సకల ఏర్పాట్లు నిర్వహించారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పలు సూచనలు చేశారు అధికారులు ఎంపీడీవో డిప్యూటీ తాసిల్దార్ పంచాయతీ రాజ్ ఎక్సైజ్ ఆర్టీసీ ఇరిగేషన్ వైద్య అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు ఆర్టీసీ అధికారులు భక్తుల కోసం వైరా నుండి లక్ష్మీపురం గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు

# కోళ్లు ఎక్కడ గోవిందా?

**- వచ్చినవి 1000,- లెక్క చూపేది 488**

**- అధికారులకే ఆచూకీ తెలియనవి 512**

**-కోళ్లలోను కక్కుర్తి పడ్డ నారాయణుడు ఎవరు?**

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-
మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఇంటి వద్ద నుండి స్వయం ఉపాధి ద్వారా మహిళలకు ఆర్థిక ప్రయోజనం పొందేలా పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఈ పథకం ద్వారా పెరటి కోళ్ల పెంపకంలో మెలుకువలు,అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం పశుసంవర్ధక శాఖను ఆదేశించింది. కోడి పిల్లలకు అవసరమైన రక్షణ వ్యాక్సిన్లు కూడా పశుసంవర్ధక శాఖ వేస్తుంది. డ్వాక్రా సంఘాలలో ఉన్న ఔత్సాహిక మహిళలకు అధికారులు అన్ని రకాల వ్యాక్సిన్లు వేసిన తరువాత 45 రోజుల వయసు ఉన్న కోడి పిల్లలను,20 రోజుల దాణాతో అందిస్తున్నారు. శ్రీలక్ష్మి మహిళా సమాఖ్య కార్యాలయం అందించిన వివరాల ప్రకారం మదర్ యూనిట్ ద్వారా గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో తల్లాడ మండలానికి వెయ్యి పెరటి కోళ్లు వచ్చాయి. ఈ పెరటి కోళ్ల పెంపకంలో ఆసక్తి ఉన్నవారికి ఆయా గ్రామాల వివోల ద్వారా అందించాలి. కానీ నాటి అధికారుల అత్యుత్సాహమో లేక కోళ్లలోను కక్కుర్తి పడ్డారో తెలియదు కానీ నేటికీ 512 కోళ్ల ఆచూకీ శ్రీలక్ష్మి మహిళా సమైక్య అధికారుల వద్ద సమాచారం లేదంటే వెలుగు కార్యాలయంలో అధికారుల పనితీరును ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని మండల ప్రజలు అంటున్నారు. వచ్చిన వెయ్యి కోళ్లలో ఎక్కడ గోవిందా.. అని లెక్కలు అడిగితే వారం తర్వాత 488కోళ్లకు సంబంధించిన వివరాలు మాత్రమే అందించి,మిగిలిన 512 కోళ్ల వివరాలు ఆచూకీ లేదు,త్వరలోనే అందిస్తాం అని చెప్పున్నారు అంటే జీతాలు కోసమేనా జాబులు(ప్రభుత్వ ఉద్యోగాలు) అని అధికారులపై మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇటీవల కాలంలో ఆరోపణలకే నిలయమైన వెలుగు కార్యాలయంలో నేటికీ అధికారులు తీరు మార్చుకోకుండా బైలాను సైతం పక్కనపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఉండటంతో మండల ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. పెరటి కోళ్ల విషయంలోనూ కక్కుర్తి పడ్డారంటే,ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా అందించే పథకాలలో మరేంత అవినీతికి పాల్పడ్డారో అని అనుమానించాల్సిన పరిస్థితి నెలకొందని మండల ప్రజలు అంటున్నారు.

కాసుల కోసం కక్కృతి పడ్డారో లేక అభిమానుల వద్ద మెప్పుకోసమో చేసారో తెలియదు కానీ నాటి అధికారుల నిర్లక్ష్యంతో ఆచూకీలేని కోడెమ్మ కథను జిల్లా అధికారులైనా కనుగొనటమే కాకుండా ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తూ ఈ కథలో భాగస్వాములైన నారాయణులు ఎవరెవరో విచారణ జరిపించి,చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పెద్దలను,జిల్లా అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేసి తీరాలి!

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
.తెలంగాణ రాష్ట్రంలో రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య అన్నారు. మండల పరిధిలోని మద్దిగూడెం గ్రామంలో సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. రైతులకు రుణమాఫీ చేయకపోగా బ్యాంక్ అధికారులు వడ్డీ వసూలు చేసేందుకు గ్రామాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీ వసూలు చేసే ప్రయత్నం మానుకోవాలని ఘాటుగా పేర్కొన్నారు. రైతు భరోసా కొంతమంది రైతులకే అందించారే తప్ప అందరికీ పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదని అన్నారు. గ్రామాల్లో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు. రైతుల వద్ద వడ్డీలను వసూలు చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, నాయకులు కాట్రాల రాంబాబు, మూడ్ కృష్ణ ప్రసాద్, ప్రసాద్, అజ్మీర రాజు, అంత రాములు, తదితరులు పాల్గొన్నారు.



## భట్టి పీఏ మృతికి ఎంపీ రఘురాం రెడ్డి సంతాపం

ఖమ్మం (సూర్య బ్యూరో):
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వ్యక్తిగత సహాయకుడు (పీఏ) శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర విచా రం వ్యక్తం చేశారు. కరుణగిరి సమీపంలోని ఆయన స్వగృహంలో ఉంచిన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీనివాస్ ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు..



## కోల్డ్ స్టోరేజ్ యజమానికి జరిమానా

ఖమ్మం (సూర్య బ్యూరో):
మున్సిపల్ కమిషనర్ ఆదేశాలనుసారం ప్రకాష్ నగర్ 28 డివిజన్ పరిధిలోని కోల్డ్ స్టోరేజ్ క్లీనింగ్ వేస్ట్ మెటీరియల్ ని పక్కనే ఉన్న ఓపెన్ ప్లాట్లు లో పోయడంతో ఆ ప్లాట్ యజమాని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య కి ఫిర్యాదు చేయగా కమిషనర్ శానిటరీ సూపర్వైజర్ ని వారికి ఫైన్ విధించాలని ఆదేశించడంతో శానిటరీ సూపర్వైజర్ మాదాసు సాంబయ్య కోల్డ్ స్టోరేజ్ యజమానికి సోమవారం 10000 రూపాయలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, ఎల్ల స్వామి ,కే మల్లయ్య జవాన్లు పాల్గొన్నారు



## బదిలీపై వెళుతున్న నాయబ్ తహశీల్దార్ ఘనంగా వీడ్కోలు

ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-
ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ గా విధులు నిర్వహించిన ఉసికల ఉపేందర్ ఖమ్మం ఎస్.వై.ఎస్.ఓ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్ (డిప్యూటీ తహశీల్దార్) గా బదిలీ పై వెళ్తున్న నేపథ్యంలో సోమవారం రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ ఆధ్వర్యంలో రెవిన్యూ సిబ్బందితో కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా తహశీల్దార్ సునీతా మాట్లాడుతూ అనతి కాలంలోనే ఉద్యోగులందరినీ సమన్వయం చేసుకుంటూ ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి మండల రెవిన్యూ సేవల్లో కీలక పాత్ర వహించారని అన్నారు బదిలీకి విచారం వ్యక్తం చేస్తూ, మళ్ళీ అవకాశం వచ్చినప్పుడు ముదిగొండ మండలానికి సేవలందించాలని కోరారు ఈ కొద్ది రోజుల్లోనే డిప్యూటీ తహశీల్దార్ ఉసికల ఉపేందర్ చేసిన అమూల్యమైన సేవలను తహశీల్దార్ మరియు రెవిన్యూ సిబ్బంది కొనియాడారు ఈ కార్యక్రమంలో ముదిగొండ నూతన డిప్యూటీ తహశీల్దార్ కె.లక్ష్మి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,ప్రసన్న కుమార్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ భౌతికకాయానికి నివాళులర్పించిన తుమ్మల



సూర్య ప్రతినిధి ఖమ్మం
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత తక్కెలపల్లి శ్రీనివాస్ రావు సోమవారం గుండెపోటుతో ఆకాల మృతి చెందిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ ఏ.ఐ.టి.ఏ నేషనల్ మెన్స్ ఓపెన్ టోర్నమెంట్ పోటీలను మంత్రి తిలకించారు.



